తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
ఆదివారం
12 జనవరి 2025
పేజీలు : 08



## సంక్రాంతి సందడి షురూ!

**పాలకుర్తి, జనవరి 11 (జనంసాక్షి) :** సంక్రాంతి అంటేనే పిండి వంటలు ఘుమఘుమ లాడుతాయి. సకినాలు, గ్యారెలు, అరిసెలు, మడుగులు, లడ్డూలు, కారప్పూస ఇలా ఎన్నేన్నో పిండి వంటలు నోరూరిస్తాయి. మూడు రోజుల సంక్రాంతి పండుగ కోసం పిండి వంటల తయారీలో గ్రామాల్లో సంక్రాంతి సందడి ప్రారంభమైంది, మహిళలు బిజిబిజిగా కనిపిస్తున్నారు. సకినాలు, అరిసెలు, గారెలు, బూరెలు, తయారు చేసుకుంటారు, పండుగ వచ్చిందంటే ఏ ఇంటిలో చూసినా పిండి వంటలు ప్రత్యక్షమవుతాయి. సంక్రాంతి పండుగ కోసం మూడు రోజుల ముందు నుంచే పిండి వంటల తయారు జోరందుకుంది.



# పుష్కరాల ఏర్పాట్లకు సన్నద్ధం కావాలి

- **ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వర ముక్తీశ్వర ఆలయం, గోదావరి సంగమ తీరంలో పుష్కరాల ఏర్పాట్లకు సన్నద్ధం కావాలని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చెప్పారు. మే 15 నుంచి 26 వరకు నిర్వహించనున్న సరస్వతి నది అంతర్వాహిని పుష్కరాల ఏర్పాట్లపై శనివారం డా బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి సమావేశంలో మంత్రి అధికారులనుద్దేశించి మాట్లాడారు. కాళేశ్వరం పుష్కర ఘాట్లను కాశి, హరిద్వార్, ప్రయాగ పుణ్యక్షేత్రాల స్థాయిలో అభివృద్ధి చేసేందుకు మౌలిక సదుపాయాలను మెరుగుపర్చాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. తాత్కాలిక ఏర్పాట్లలాగా కాకుండా శాశ్వత ప్రాతిపదికన నిర్మాణాలన్నిటిని అత్యాధునిక వసతులతో కళాత్మకంగా రూపొందిచాలని ఆదేశించారు. సరస్వతి పుష్కరాలు దేశంలో మరెక్కడా జరగవని, కాళేశ్వరం సంగమ స్థలంలో మాత్రమే వందల ఏళ్లుగా నిర్వహిస్తున్నారని వెల్లడించారు. పుష్కరాల ఏర్పాట్లు, స్నాన ఘట్టాల ఆధునీకరణ, పారిశుద్ధ్య పనుల కోసం కేటాయించిన రూ.25 కోట్ల నిధులను సద్వినియోగం చేసి, కాళేశ్వరం ప్రతిష్ఠ నలుదిశలా వ్యాపించేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. తెలంగాణా, ఛత్తీస్ ఘడ్, మహారాష్ట్రల కూడలిలో గోదావరి, ప్రాణహిత నదులు, అంతర్వాహినిగా సరస్వతి ప్రవంతి కలిసే చోటు



అత్యంత పవిత్రమైన సంగమమని గుర్తు చేసారు. స్నాన ఘట్టాలను ఆధునికంగా నిర్మాణం చేయాలన్నారు. రోడ్లు పునర్మించడం, విస్తరించడం, మరమ్మతులు లాంటి పనులు చేయాలని ఆదేశించారు. సరస్వతి విగ్రహ ప్రతిష్టాపన పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. పుష్కరాల నిర్వహణ కోసం ప్రత్యేక టాస్క్ ఫోర్స్ టీము ను ఏర్పాటు చేయాలని సూచించారు. హెలికాప్టర్ జాయ్ రైడ్ల కోసం హెలిపాడ్లకు మరమ్మతులు చేసి మూడు హెలిప్యాడ్స్ సిద్ధం చేయాలని తెలిపారు. పర్యాటక ప్రదేశంగా కాళేశ్వరానికి చుట్టుపక్కల రాష్ట్రాల నుంచి ఏడాది పొడవునా భక్తులు వచ్చేలా రాజీ పడకుండా మౌలిక వసతుల నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. మంచి పేరున్న కన్సల్టెంట్ సంస్థలను నియమించుకునే స్వేచ్ఛ మీకుందని దేవాదాయ, నీటి పారుదల, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్, రెవిన్యూ, టూరిజం, ట్రాన్స్ కో, ఆర్టీసి అధికారులంతా సమన్వయంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లలో భాగస్వాములు కావాలని అన్నారు. కాళేశ్వరంలోని ఆర్టీసి బస్ స్టేషన్ ఉన్న ప్రదేశంలో అత్యాధునిక, ఆకర్షణీయమైన మోడల్ బస్ స్టేషన్ తయారు చేయాలని తెలిపారు. అత్యాధునిక వీధి దీపాలు, ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేయాలని, వీటి ఏర్పాటు కోసం రూ.62 లక్షల నిధులు ఇప్పటికే విడుదలయ్యాయని తెలిపారు. కొత్త జనరేటర్ లను కూడా కొనుగోలు చేసి సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఫిబ్రవరి 7 నుంచి 9 వరకు నిర్వహించనున్న కుంబాభిషేకం పనులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా చేపట్టాలని మిగతా 2లో..



### తెలంగాణ జెన్ కో కేటిపిపి టీఈఈ 1104
## డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

**గణపురం రూరల్, జనవరి 11(జనం సాక్షి) :** కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం కేటిపిపి లో శనివారం తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ అధ్యక్షులు ఊరుగొండ సమ్మయ్య. ప్రధాన కార్యదర్శి జిఎస్.కనకరాజు ల ఆధ్వర్యంలో 1104 యూనియన్ డైరీ క్యాలెండర్ లను కే టిపిపి సిఈ సిహెచ్ ప్రకాష్ ఎస్ ఈ లు ఐవిల్.కోటేశ్వర్ రావు. పీవీవీ. మురళీ మోహన్ వేంకటేశ్వర రావు రామకృష్ణ ముత్యాల రావుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెన్ కో ఉపాధ్యక్షులు వంగ కుమారస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ తుల శ్రీనివాస్, కోశాధికారి సంపత్ కుమార్, అడిషనల్ సెక్రటరీ దొడ్డ అనంత రామయ్య, పాతూరి తిరుపతి, దవర్ల సురేష్, రవీంద్ర చారి, జెలెందర్, మేకల రమేష్, ముమీన, అనిత, సరస్వతి, వసంత, చంద్రమౌళి, ఆర్టిజన్ కార్మికులు పాల్గొన్నారు.

## సఖి కేంద్రం ఆధ్వర్యంలో శ్రీనగర్‌లో ముగ్గుల పోటీలు



**నిర్మల్ బ్యూరో, జనవరి11 (జనం సాక్షి) :** నిర్మల్ పట్టణం శ్రీనగర్ కాలనీలో సఖి కేంద్రం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని శని వారం అభయాంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించారు. కాలనీలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అందమైన రంగవల్లులను వేశారు .తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబిం బించడంతోపాటు సామాజిక అంశాలపై చైతన్యం కలిగించేలా ముగ్గులు అలరించాయి. అనంతరం శ్రీనగర్ కమిటీ ఆధ్వర్యంలో బహుమతులను ప్రధానం చేశారు. సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటివ్ శ్వేతా రాణి, పారమెడికల్ అసిస్టెంట్ జె.సవిత, శ్రీనగర్ కాలనీ మహిళలు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా ముందస్తు సంకాంతి వేడుకలు



**లక్షెట్టిపేట జనవరి 11 (జనంసాక్షి) :** శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి ఉత్సవాలు జరుపుకోవడం జరిగింది. సంక్రాంతి పండుగలం భాగంగా విద్యార్థినులచే రంగ వల్లికలు. రంగు రంగుల ముగ్గులు పాఠశాల ప్రాంగణంలో వేయడం జరిగింది. ఈ సంబరాల్లో పాఠశాల ప్రిన్సిపాల్ యం. అశ్విని విద్యార్థులు వేసిన రంగ వల్లికలు చూసి అభినందించారు పండుగ గొప్పతనాన్ని వివరించారు. బాలురచే పంతంగులు ఎగురు వేదారు, అనంతరం విద్యార్థులు సంతోషంగా పాటలు, వృత్యాలతో అలరించారు. సాయంత్రం వేళల్లో భాంగి మంటలు వేసి ఉపాధ్యాయులందరూ సంతోషంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల . వి.శ్రీనివాస్, ఇంచార్జ్ శిరీష శైలజ , కిషన్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## జాతరకు రండి

- **మంత్రి పొన్నంకు ఆహ్వానం**

**భీమదేవరపల్లి, జనవరి 11 (జనంసాక్షి) :** భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్ర స్వామి జాతరకు రావలసిందిగా ఆలయ ఈవో కిషన్ రావు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ను శనివారం కల్సిఆహ్వానించారు ఈ మేరకు ఆయన అర్చకుడు రాంబాబు వినయ్ శర్మ తో కలిసి ఎమ్మెల్యే కార్యాలయానికి వెళు ్తండగా మార్గమధ్యలో మిగతా 2లో..

# అన్నారం షరీఫ్ ఉత్సవాల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**పర్వతగిరి జనవరి 11 (జనం సాక్షి) :** పర్వతగిరి మండల పరిధిలోని అన్నారం బాబా షరీఫ్ దర్గా లో ఈనెల 16, 17, 18 రోజులలో జరిగే ఉర్సు ఉత్సవాల సందర్భంగా నేడు హనుమకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే నివాస క్యాంపు నందు మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సమక్షంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. అన్నారం షరీఫ్ దర్గా సభ్యులు ఎమ్మెల్యే నాగరాజు నీ టోపీ పెట్టి పూలమాల వేసి శాలువాలతో సత్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జాటోతూ శ్రీనివాస్



నాయక్ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపల్లి దేవేంద్రరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుందూరు వెంకట్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు మోటాపోతుల సారంగం అన్నారం గ్రామ పార్టీ అధ్యక్షుడు గొడుగు రమేష్, పర్వతగిరి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గొడుగు వినయ్ వర్ధన్నపేట యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బొక్కల ప్రమోద్, అన్నారం గ్రామ కాంగ్రెస్ నాయకులు రాజబాబు మధు రవి భాస్కర్, యాకయ్య, చురుపాక ప్రభాకర్ అన్నారం దర్గా షరీఫ్ ఇమాములు భాషా సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

# పుష్కరాల ఏర్పాట్లకు సన్నద్ధం కావాలి

మంత్రి సూచించారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, దేవాదాయ కమిషనర్ ఇ.శ్రీధర్, జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు, ఎస్ ఈ దుర్గాప్రసాద్, టూరిజం ఎండీ ప్రకాశ్ రెడ్డి, ట్రాన్స్ కో ఎస్ఈ మల్సూర్ నాయక్, ఆర్ డబ్ల్యు ఎస్ ఇఇ నిర్మల, డిపిఓ నారాయణరావు, ఇరిగేషన్ ఇఇ తిరుపతి, డిపిఆర్వో శీలం శ్రీనివాసరావు, కాళేశ్వరం ఇఓ మారుతి, భూపాలపల్లి ఆర్టీసీ డివిజనల్ మేనేజర్, డిఎం ఇందు తదితరులు పాల్గొన్నారు.



# గురుకుల ప్రవేశ పరీక్ష పోస్టర్ ఆవిష్కరణ

**పర్వతగిరి,జనవరి 11 (జనంసాక్షి):** శనివారం పర్వతగిరి ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల/కళాశాల(జామాల్ పురం)లో జరిగిన తల్లితండ్రుల సమావేశం లో గురుకుల ప్రవేశ పరీక్ష (టిజిసిఈటి-2025) పోస్టర్ ను ప్రిన్సిపల్ శైలజ రాణి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శైలజ రాణి మాట్లాడుతూ 2025 విద్యా సంవత్సరానికి గాను 5 తరగతిలో ప్రవేశాల కొరకు మరియు 6 నుండి 9 వ తరగతుల్లో మిగిలిన ఖాళీ సీట్ల (బ్యాక్ లాగ్ సీట్లు) కొరకు ఆన్లైన్ లో అప్లై చేసుకోవచ్చని తెలిపారు. అప్లై చేయుటకు చివరి తేదీ 01-02-2025 అని పరీక్ష 23-02-2025 న జరుగును అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిల యొక్క తల్లిదండ్రులు,పాఠశాల ఉపాధ్యాయినులు పాల్గొన్నారు..

# జాతరకు రండి

మంత్రి పొన్నం ప్రభాకర్ కలిసి ఈనెల 13న భోగి 14న సంక్రాంతి బండ్లు తిరిగే కార్యక్రమానికి రావాలని ఈవో కోరాడు. ఈ సంధర్భంగా స్వామి వారి వివాహ కంకణం, తలంబ్రాలు అందించినట్లు ఈఓ తెలిపారు.

### సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ఏటూరు నాగారం ఆధ్వర్యంలో స్వయం ఉపాధి నందు ఉచిత శిక్షణ

**ఏటూరునాగారం, జనవరి 11(జనంసాక్షి) :** సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఏటూరునాగారం మరియు రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ వారి ఆధ్వర్యంలో గిరిజన మహిళలకు యూత్ ట్రైనింగ్ సెంటర్ ఏటూరునాగరం నందు జ్యూట్ బ్యాక్ తయారీ నందు ఉచిత శిక్షణ ఇవ్వబడును. శిక్షణ సమయంలో మధ్యాహ్నం భోజన సదుపాయం కల్పించబడును మరియు శిక్షణానంతరం జ్యూట్ బ్యాగు తయారీ కొరకు అవసరమగు టూల్ కిట్ అందించబడును. ఈ శిక్షణ కొరకు చదవటం మరియు వ్రాయటం వచ్చి ఉండాలి, వయసు 18 సం. ల నుండి 45 సం.లు ఉండాలి, ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండాలి. కావున ఆసక్తిగల గిరిజన మహిళలు తమ యొక్క వివరాలను ఐటిడిఏ ఏటూరు నాగారం కార్యాలయం నందు నమోదు చేసుకోగలరని ప్రాజెక్టు అధికారి ఐటీడీఏ ఏటూరు నాగారం తెలిపినారు. పూర్తి వివరాలకు 8330954571 సంప్రదించగలరు.



# ఘనంగా కుడారై(గోదాదేవి) నోము

**లక్షెటిపేట, జనవరి11 (జనంసాక్షి) :** లక్షెటిపేట మున్సిపాలిటీలోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో శనివారం కూడారై (గోదాదేవి) నోము ఘనంగా నిర్వహించారు. అలయ అవరణలోని మండపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై స్వామివారిని, గోదాదేవి అమ్మవారిని ప్రతిష్ఠించారు. ఇందులో భాగంగా అమ్మ వారికి ప్రత్యేక పూజలతో పాటు ఒడిబియ్యం, పంచామృతాలతో అభిషేకం, గాజులు సమర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నోములో పాల్గొన్నవారికి అమ్మవారి అశీస్సులు లభిస్తాయని భక్తుల నమ్మకం. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# వింధ్య స్కూల్లో ముగ్గుల పోటీలు

**సారంగాపూర్, జనవరి 10 (జనం సాక్షి)** మండల కేంద్రంలో వింధ్య ప్రైవేట్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు, గాలిపటాల పోటీలు శుక్రవారం నిర్వహించడం జరిగినది,అనంతరం సంక్రాంతి పండుగ విశిష్టతను పాఠశాల కరస్పాండెంట్ విద్యార్థులకు వివరించడం జరిగింది. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు . ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే. నవీన్ కుమార్ ,శ్రీరామ్ శ్రీనివాస్, సాయినాథ్,శ్రీనివాస్ గౌడ్ ,భారతి, సుమన్య, శ్రీలత, లావణ్య ,.పూజ, కె.పల్లవి, లక్ష్మీ, మంజుల ,సౌజన్య, సులోచన, ఏ.పల్లవి ,శ్రేని, స్రవంతి, విద్యార్థులు పాల్గొన్నారు.




# 14న హేమాచలుడి వరపూజ మహోత్సవం



**మంగపేట జనవరి 11(జనంసాక్షి) :** మల్లూరులోని స్వయం భు క్షేత్రమైన శ్రీ హేమచల లక్ష్మీనరసింహస్వామి ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి అమ్మవార్లకు ఈనెల 14వ తారీకు మంగళవారం సంక్రాంతి పర్వదినాన స్వామివారికి వరపూజ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రవణం సత్యనారాయణ తెలిపారు. 2025 మే నెలలో జరగబోవు స్వామివారి కళ్యాణానికి సుమూహూర్తము నిశ్చయించుటకు సంక్రాంతి పండగ రోజైనా మంగళవారం రాత్రి 8 నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు వరపూజా కార్యక్రమాన్ని నిర్వహించి స్వామివారి కల్యాణ తేదీని ఖరారు చేయనున్నట్లు ఈవో, ప్రధాన పూజారులు కైంకార్యం రాఘవాచార్యులు, ముక్కామాల రాజశేఖర్ శర్మలు తెలిపారు.

# వీరభద్రస్వామి వారిని దర్శించుకుని పిడిశెట్టి రాజు..

**బీమదేవరపల్లి, జనవరి 11 (జనం సాక్షి) :** ఉత్తర తెలంగాణ లో అత్యంత ప్రసిద్ధిగాంచిన కొత్తకొండ శ్రీ వీర భద్రస్వామి స్వామి వారి కళ్యాణ మహోత్సవం, బ్రమ్మోత్సవాలు వేడుకలు శుక్ర, శనివారాల్లో అంగరంగ వైభవంగా జరిగాయి. ఇట్టి మహోత్సవ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పార్టీ (బీ. ఆర్. ఎస్ ) ఆశవాహ ఎమ్మెల్సీ అభ్యర్థి పిడిశెట్టి రాజు పాల్గొని స్వామి వారిని దర్శించుకొని మెదక్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ గా గెలుపొందాలని, తెలంగాణ రాష్ట్ర ప్రజలు, హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలానే సంకల్పంతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో భారత మాజీ ప్రధాని, భారత రత్న పీ.వీ నరసింహారావు దివ్యఆశీస్సులతో పట్టభద్రుల, నిరుద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో మొదటి ప్రధాన్యత (1) ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని పట్టభద్రులను, ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆలయ ఈ వో పి. కిషన్ రావు స్వామి వారి ప్రసాదం సమర్పించి, ప్రత్యేకంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో సీనియర్ అర్చకులు మొగిలిపాలెం రాంబాబు, తాటికొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ మానవ అక్రమ రవాణా అవగాహన దినోత్సవం



**నర్సంపేట, జనవరి 11 (జనంసాక్షి):**నర్సంపేట పట్టణంలో పోలీస్ స్టేషన్‌లో సోషల్ ఆర్గనైజషన్" ఆధ్వర్యంలో ఎఫ్.ఎం.ఎం. సోషల్ సర్వీస్ సొసైటీ" సహకారంతో సి.ఐ. రమణమూర్తి, ఎస్.ఐ. రవికుమార్‌ల చేతుల మీదుగా మానవ అక్రమ రవాణా అవగాహన కు సంబందించిన "కరపత్రాలు, వాల్ పోస్టర్స్" ను శనివారం ఆవిష్కరించి నట్లు స్వయంకృషి సంస్థ నిర్వాహకుడు బెజ్జంకి ప్రభాకర్ తెలిపారు.ఈ సందర్భంగా పట్టణ సి.ఐ. రమణమూర్తి మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది ఘోరమైన నేరం అని దీనిని అరికట్టుటకు సమాజం లోని ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యతతో చేయి చేయి కలిపి కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు.వ్యాపారంలో కొనేవారు, అమ్మేవారు, వస్తువులు ఉన్నట్లుగానే మానవ అక్రమ రవాణాలో మనుషులే వస్తువులుగా అమ్మకం చెంది మోసపోవడం చాలా దారుణమైన విషయం అని ఆవేదన వ్యక్తం చేశారు. మానవ జాతి చరిత్రలో మానవ అక్రమ రవాణా అతి పెద్ద మానవ హక్కుల ఉల్లంఘన అని తెలిపారు. మానవ అక్రమ రవాణాకు ముఖ్యంగా ఎక్కువ మహిళలు, ఆడపిల్లలే గురి అవుతున్నారని, అపరిచిత వ్యక్తుల ప్రవర్తన పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, వారి ప్రవర్తన పట్ల ఏ మాత్రం అనుమానం కలిగినా వెంటనే పోలీస్-100 హెల్ప్ లైన్ కు, ఆడపిల్లలు అయితే చైల్డ్ హెల్ప్ లైన్-1098కు సమాచారం అందించి సహాయం తీసుకొని రక్షణ పొందాలని తెలిపారు.టౌన్ ఎస్.ఐ రవికుమార్ మాట్లాడుచు మానవ అక్రమ రవాణా పైన అవగాహన పెంచి ప్రతీ వ్యక్తి స్వేచ్ఛగా, గౌరవంగా జీవించడానికి, అందరికీ రక్షణ అందించేందుకు సమాజంలోని అందరం కృషి చేద్దామని తెలిపారు. అక్రమ రవాణాతో పాటు సైబర్ నేరల పైన కూడా అవగాహన కలిగి, సైబర్ నేరాలకు గురి అయితే టోల్ ఫ్రీ నెంబర్ 1930కి కాల్ చేసి రక్షణ పొందవచ్చునని తెలియజేశారు.మానవ అక్రమ రవాణాకు ఎవ్వరైనా పాల్పడితే చట్ట ప్రకారం జీవిత కాల జైలు శిక్షకు అర్హులు అని హెచ్చరించారు.ఇంకా ఈ కార్యక్రమంలో కస్యూమర్ జిల్లా అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్, స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిట్స్‌లో ఘనంగా సంక్రాంతి వేడుకలు



**భూపాలపల్లి, జనవరి 11 (జనంసాక్షి) :**భూపాలపల్లి పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్‌లో ముందస్తుగా సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. భోగి మంటలు, పిండివంటలు, రంగవల్లులు బొమ్మల కొలువు లాంటివి ఏర్పాటు చేసి ఉపాధ్యాయులు , విద్యార్థులు సంక్రాంతి పండుగకు ఘన స్వాగతం పలికారు. ఈ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. స్థానిక ప్రిన్సిపల్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ ముందుగా విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ పండగ ప్రతి కుటుంబంలో వెలుగులు నింపాలని అందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని తెలియజేశారు. పండగ అంటేనే పిండి వంటలు, రంగురంగుల ముగ్గులు, గాలిపటాలు ఎగరవేయడం లాంటివి పండగ వాతావరణాన్ని మరింత అందంగా తీర్చిదిద్దుతాయని తెలియజేశారు. విద్యార్థుల, ఉపాధ్యాయుల సమక్షంలో ఆ పండగ వాతావరణాన్ని పాఠశాలలో ఏర్పాటుచేసి ఘనంగా స్వాగతం పలికామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు , విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

- గణపురం మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో వెల్లడి
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



**గణపురం, జనవరి 11 (జనంసాక్షి):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో BRS పార్టీ సత్తా చాటాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గారు అన్నారు. గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో శనివారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిచిన సంవత్సర కాలంలో అన్ని వర్గాల వారికి అన్యాయం జరుగుతుందని, రైతులకు, రైతుబందు ఇవ్వడం లేదు, రుణమాఫీ చేయక రైతులను నట్టేట ముంచారు అని అన్నారు. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన ఏ హామీని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని, మహిళలకు ప్రతి నెల 2500 /- , పింఛను 4000/- ఇస్తానని చెప్పి అందరినీ మోసం చేశారని, ప్రజలు ప్రభుత్వానికి బుద్ధిచెప్పే సమయం ఆసన్నమైంది దని రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటేసే పరిస్థితి లేదని, ఏ ఎన్నికలు జరిగిన BRS పార్టీ గెలుపు ఖాయమని ఆయనధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలకు అండగా ఉంటాఎన్నికల తర్వాత గెలిచిన పార్టీకి ఒక సంవత్సరం సమయం ఇవ్వాలని ఇన్ని రోజులు ఓపికతో ఉన్నానని , ఇకపై నన్ను నమ్ముకున్న వాళ్లపై కేసులు పెడితే సహించేది లేదని, కార్యకర్తలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.నాయకులు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో అంటూ నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని, ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మోతే కర్నాకర్ రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు పోలుసాని లక్ష్మి నరసింహారావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు, బి ఆర్ఎస్ మండల మహిళ పార్టీ అధ్యక్షురాలు మేకల రజిత,మాజీ ఎంపీటీసీ చెన్నూరి రమాదేవి మధుకర్, చెల్పూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు అల్లూరి శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ రజియా, నాయకులు దాసరి రవి, అరె సాంబరెడ్డి, రాందాస్ రాజు, హన్మంతరావు, చీటి శంకర్, పొన్నం రమేష్, విజయ, మోకిరాల తిరుపతి రావు, తోట శ్రీనివాస్, పే రాల దేవేందర్ రావు, రాజయ్య, నవీన్ రెడ్డి, ప్రసాద్, శ్రీనివాస రావు, ఆంజద్, దొగ్గేల సుధాకర్, యూత్ నాయకులు, చీటి కృష్ణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పద్మశాలి సంఘానికి సహాయం చేసిన : జంగిటివిద్యనాథ్



**బచ్చన్నపేట జనవరి 11 (జనంసాక్షి):** బచ్చన్నపేట మండల కేంద్రంలోని భక్త మార్కండేయ. ఆలయంలో మార్కండేయ జయంతి సందర్భంగా పద్మశాలి సంఘానికి సామా జిక సేవ కార్యకర్త కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ 5000 రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో వేముల బాలరాజు.మచ్చ నరేందర్. గుర్రపు బాలరాజు. భేతి కృష్ణమూర్తి.వేముల మురళి.శ్రీ రామ్ శ్రీహరి. గోలి బుచ్చిరాజు. మామిడాల పాండు. వల్లాల శ్రీనివాస్.గణపురం నాగేష్. వేముల రాములు. కుడికాల లక్ష్మణ్. వీరితోపాటు కాంగ్రెస్ నాయకులు బాలకిషన్ గౌడ్. మహాత్మ చారి పాల్గొన్నారు

# క్రీడలతో మానసిక ఉల్లాసం : ఎంఎల్ఏ



**బోథ్, జనవరి 11(జనంసాక్షి):**క్రీడలు మానసిక ఉల్లాసానికి,శారీరక ఆరోగ్యానికి దోహదప డతాయని బోథ్ ఎంఎల్ఏ జాదవ్ అనిల్ అన్నారు.శనివారం బోథ్ మండలంలోని పోచెరా లోని హనుమాన్ రెడ్డి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఎంఎల్ఏ కప్ క్రికెట్ పోటీలను అలాగే దన్నూర్(బి) గ్రామములో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతో పాటు,క్రీడల్లో రాణించాలని, అందుకు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని బ్యాటింగ్ చేసి యువకులను ఉత్సాహపరి చారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్,రాథోడ్ సజాన్,నారాయణ రెడ్డి,శ్రీధర్ రెడ్డి, ప్రశాంత్ బుచన్న పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లి దేవాలయంలో చోరీ



**వరంగల్ ఈస్ట్, జనవరి 11 (జనంసాక్షి) :** వరంగల్ నగరంలోని రంగసాయిపేట బెస్తన్ చెరువు కట్టమీద నిర్మించిన గంగమ్మ తల్లి దేవాలయంలో చోరీ జరిగింది.ఈ మేరకు శనివారం గంగపుత్ర సంఘం సభ్యులు తెలిపారు.శనివారం ఉదయం 11 గంటల సమయంలో గుర్తుతెలియని దుండగులు ఆలయంలోకి ప్రవేశించి అమ్మవారి మెడలోని మంగళసూత్రం, ముక్కుపుడక, మట్టెలు, మెడలో ఉన్న గొలుసులను సుమారు తులాల బంగారు ఆభరణాలను చోరీ చేసినట్లు పేర్కొన్నారు. సుమారు రెండు లక్షల విలువైన ఆభరణాలను అపహరించినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై మామునూరు పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# వడ్డే ఓబన్న చరిత్ర నేటి తరాలకు తెలియాలి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు






**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** అలనాటి వీరుడు వడ్డే ఓబన్న చరిత్ర నేటి తరాలకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ లోని ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా బీసీ సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన వడ్డే ఓబన్న జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగా ఓబన్న చిత్ర పటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రిటిష్ వారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తెలుగువారి ఆత్మగౌరవం నిలపడం కోసం విరోచితంగా వడ్డే ఓబన్న పోరాడారని అన్నారు. తెలుగునాట ఉయ్యాల వాడ నరసింహారెడ్డితో కలిసి బ్రిటిష్ వారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తెలుగువారి ఆత్మగౌరవం నిలపడం కోసం పోరాడారని చెప్పారు. ఆనాటి రేనాటి వీరుడు వడ్డే ఓబన్న చరిత్రను నేటి తరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఈరోజు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఓబన్న జయంతిని అధికారింగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికా రులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యూట్యూబర్ అక్రమ అరెస్టుకు నిరసనగా బీఆర్ఎస్ శ్రేణుల ధర్నా రాస్తారోకో



**పాలకుర్తి, జనవరి 11 (జనంసాక్షి) :**రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకి ఇచ్చిన హామీలను విస్మరిస్తుందని, పాలకుర్తి నియోజకవర్గంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆర్జీవి యూట్యూబర్ రాజ్ కుమార్ సోషల్ మీడియాలో తన చానల్ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తుంటే, అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ, రాజకుమార్‌పై అక్రమ కేసులు బనాయించి, పోలీసులు తీవ్ర ఇబ్బందులు పెట్టి, రిమాండ్ కు తరలించడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ, మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం శనివారం పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ధర్నా రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు, ఈ సందర్భంగా జిసిసి మాజీ చైర్మన్ ధరావత్ గాంధీ నాయక్, ఓయు జెఏసి నాయకులు రాజేష్ నాయక్, జిల్లా నాయకులు పళ్ళ సుందర్రాంరెడ్డి, కొడకండ్ల, రాయపర్తి, మండలాల అధ్యక్షులు తీగల దయాకర్, సిందే రామోజీ, నరసింహ నాయక్, బిల్లా సుధీర్ రెడ్డి, సిందే రామోజీ, దీకొండ వెంకటేశ్వరరావు, బొబ్బల అశోక్ రెడ్డి, కారు పోతుల వేణు, నియోజకవర్గంలోని అన్ని మండలాల ముఖ్య నాయకులు యువత ,సోషల్ మీడియా నాయకులు, తదితరులు పాల్గొన్నారు,

# అరవింద పబ్లిక్ స్కూల్లో రంగవల్లుల పోటీలు

**వరంగల్ ఈస్ట్, జనవరి 11 (జనంసాక్షి) :**వరంగల్ తూర్పు నియోజకవర్గం 42వ డివిజన్ రంగశాయిపేటలోని అరవింద పబ్లిక్ స్కూల్లో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రిన్సిపాల్ పంచకం రమాదేవి ఆధ్వర్యంలో శనివారం రంగవల్లుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాలైన రంగులతో ముగ్గులను వేసి పాఠశాల ఆవరణాన్ని శోభాయమానం చేశారు. పండుగల విశిష్టతను తెలిపే సందేశాత్మకమైన రంగవల్లులే కాకుండా రకరకాల చుక్కల ముగ్గులు, రథం ముగ్గులు వివిధ రకాల డిజైన్లతో కూడిన ముగ్గులను వేశారు. ఉత్తమ ముగ్గులను వేసిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం బహుమతులు ప్రధానం చేసింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పంచకం నర్సయ్య మాట్లాడుతూ భారతదేశ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా విద్యార్థులు పండుగ విశిష్టతను తెలుసుకునేలా ఇలాంటి చక్కని రంగవల్లులను వేసి తమ సృజనాత్మకతను చాటుకోవడం అభినందనీయం అన్నారు.



ప్రతిఏటా ఇదేవిధంగా పాఠశాలలో విద్యార్థులకు రంగవల్లుల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీలు కె అశ్విని, ఏ నర్మద, దివ్య శ్రీ, యాస్మిన్, స్వప్న, రజిత, ఆఫ్రిన్, సిమ్రాన్, సుస్మిత, స్పందన, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికులు అంతా ఐకమత్యంతో ఉండాలి

◆ సిఐ రవీందర్ పసర పోలీస్ స్టేషన్



**గోవిందరావుపేట , (జనంసాక్షి) :**అక్రమంగా తాటి చెట్లు నరికితే కేసులు తప్పవు ఘనంగా కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కల్లుగీత కార్మికులంతా ఐక్యమత్యంతో ఉండాలని పసర పోలీస్ స్టేషన్ సిఐ రవీందర్ ఎస్ఐ కమలాకర్‌లు అన్నారు. శనివారం పసర పోలీస్ స్టేషన్ ఆవరణలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ ఆధ్వర్యంలో జక్కు రాజు అధ్యక్షతన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐ రవీందర్ ఎస్ ఐ కమలాకర్ లు హాజరై క్యాలెండర్ ఆవిష్కరించి మాట్లాడారు. కల్లుగీత వృత్తిని ప్రతిబింబించేలా క్యాలెండర్ ఉందని గౌడ కులస్తులు అందరూ ఐకమత్యంతో ఉండాలని ఏమైనా సమస్యలు ఉంటే తమను సంప్రదించాలని అన్నారు. గీత కార్మికుల సమస్యలపై వారు స్పందిస్తూ చట్ట వ్యతిరేకంగా ఎవరైనా తాడిచెట్లు నరికినచో వారిపై చట్టరీత్యా చర్యలుతీసుకుంటామని అన్నారు. కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం గౌడ కులస్తులందరికీ వ్యాపార అభివృద్ధి కొరకై బైకులు ఇవ్వాలని ఏజెన్సీ నాన్ ఏజెన్సీ అనే తేడా లేకుండా అందరికీ సేఫ్టీ మోకులు ఇవ్వాలని వృత్తి పింఛన్లు 50 సంవత్సరాలు నిండిన గీత కార్మికులందరికీ ఎటువంటి షరతులు లేకుండా4 వేలు ఇవ్వాలని ఏజెన్సీ పేరుతో రద్దయిన సొసైటీలను పునరుద్ధించాలని ఇప్పుడు ఉన్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ప్రభుత్వం లో ఏజెన్సీ కల్లు గీత కార్మికుల గురించి మాట్లాడిన మాటలు ఇప్పుడు అమలు చేయాలనీ వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దొనికల రాఘవులు. బైరివిక్రమ్, వత్సవాయి సారయ్య , కాసగాని స్వామి, గండు రాంబాబు, జక్కు బిక్షపతి, బొమ్మగాని జగదీశ్వర్, పూజరి సారంగంగౌడ్ బుర్ర వెంకన్నగౌడ్ దొనికల దామోదర్, కక్కర్ల మహేష్, మెరుగు సుధాకర్, అన్నపురం ఉపేందర్, దొనికల మల్లికార్జును, 30 మంది గీత కార్మికులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద కాలనీలో ముగ్గుల పోటీలు

**నర్సంపేట, జనవరి 11 (జనంసాక్షి) :**నర్సంపేట పట్టణం 10వ వార్డు పరిదిలోని వరగంల్ రోడ్ లోని స్వామి వివేకానంద కాలనీలో శనివారం ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. మన యొక్క సంస్కృతి సాంప్రదాయాలను మర్చిపోకుండా ఉండడానికి సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామి వివేకానంద కాలనీ సంక్షేమ సంఘం వారు భోగి మంటలతో పాటు ముగ్గుల పోటీలను స్థానిక గీతాంజలి హైస్కూల్లో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పదో వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ హాజరై మాట్లాడుతూ నర్సంపేటకు ముఖ ద్వారంగా ఉన్న స్వామి వివేకానంద కాలనీ వాసులు సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీ నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ముగ్గుల పోటీ కార్యక్రమంలో మొదటి బహుమతి దేవులపల్లి మౌనిక 3116 రూపాయలు , రెండవ బహుమతి2116 లు పరాచికపు స్రవంతి , మూడో బహుమతి 1116 అరిగల సృజన, ఆరుగురికి 516 రూపాయల చొప్పున కన్సోలేషన్ బహుమతులు, పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతి



అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మేడవరపు కమలాకర్ రావు, గీతాంజలి స్కూల్ చైర్మన్ సుబ్బారావు, కాలని ప్రధాన కార్యదర్శి దార గణేష్, కోశాధికారి పాసికంటి రమేష్, ముగ్గుల పోటీ కన్వీనర్ గా మోత ఇంద్రసేనారెడ్డి, కో కన్వీనర్ గా ఎండి రాయబోసు, అలువాల బిక్షపతి, రాజు, దేవులపెల్లి సతీశ్, పెండెం భాస్కర్, కుమారస్వామి, సదానందం కాలనీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయానికి పెద్దమ్మ గుడికి ఆర్థిక సాయం చేసిన గంగుల మనోరంజన్ రెడ్డి

**స్టేషన్ ఘన్పూర్, జనవరి 11 , (జనంసాక్షి) :** మండలంలోని కొత్త పెల్లి గ్రామానికి నివాసి అయిన కాంట్రాక్టర్ రియల్ ఎస్టేట్ వ్యాపారి అయినటువంటి గంగుల మనోరంజన్ రెడ్డి హైదరాబాదులో ఎంత బిజీగా ఉన్నా కన్న ఊరుకు తన వంతు సహాయం చేయాలనిమన బాలవికాస్ వాటర్ ప్లాంట్ కోసం, గ్రంథాలయానికి తనవంతు సహాయంగా 10116 రూపాయలు ఇవ్వడం జరిగింది. గ్రంధాల యానికి ఒక కంప్యూటర్, గ్రామపంచాయతీకి ఒక కంప్యూటర్ కలిపి 2 కంప్యూటర్లు ఓపెనింగ్ రోజు తీసుకొస్తానని గంగుల మనోరంజన్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కీసరి ముత్యంరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు గోవిందు రాజయ్య, మాజీ ఉప సర్పంచ్ గోవిందు మల్లేష్ పాల్గొన్నారు. అదేవిధంగా కొత్తపెల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన పెద్దమ్మ గుడికి



కాంట్రాక్టర్, రియల్ ఎస్టేట్ వ్యాపారి అయినటువంటి గంగుల మనోరంజన్ రెడ్డి ముదిరాజ్ పెద్దమ్మ గుడి నిర్మాణానికి ఆయన వంతు సహాయం 5120 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మరబోయిన గట్టుమల్లు, మరబోయిన రమేష్, రొయ్యల సంపత్, మరబోయిన దశరథ, మర బోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

# మృత్యువులోనూ వీడని బంధం

◆ తీగారంలో వృద్ధ దంపతులు మృతి



**పాలకుర్తి, జనవరి 11(జనంసాక్షి) :**వివాహ బంధంతో ఒక్కటైన వీరి బంధం జీవిత ప్రయాణం లోనూ అంతే అనుబంధంగా సాగింది. వృద్ధురాలు బై కానీ మధ్యాహ్నం సోమక్క శుక్రవారం సాయంత్రం మృతి చెందగా, ఆమె భర్త బై కానీ కొంరయ్య శనివారం తెల్లవారు జామున తుదిశ్వాస విడిచిన ఘటనలతో మండలంలోని తీగారం గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. తీగారం గ్రామానికి చెందిన బైకానీ సోమక్క (75) బైకానీ కొమురయ్య (80)లకు ఒక కూతురు ఉంది. సోమక్క అనారోగ్యంతో బాదపడుతుండగా తల్లిని కూతురు రమ వైద్యం చేయించినప్పటికీ నయం కాలేదు. అయితే అనారోగ్యంతో బాధపగుతున్న వృద్ధురాలు సోమక్క శుక్రవారం మృతి చెందింది. బార్య మృతిని తట్టుకోలేక భర్త కొంరయ్య శనివారు తెల్లవారు జామున మృతి చెందాడు. ఒకరి తర్వాత ఒకరు వృద్ధ దంపతులు ఇద్దరు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**చెన్నారావుపేట, జనవరి 11(జనంసాక్షి):** మృతుడి కుటుంబ సభ్యులను శనివారం కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. చెన్నారావుపేట మండలం అమీనాబాద్ తండాలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ వార్డు సభ్యులు దరావత్ శంకర్ మృతి చెందగా అతని మృతదేహం పై పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ సర్పంచ్ సిద్ధన రమేష్, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్, అమీనాబాద్ తండా అధ్యక్షులు భానోతు రవికుమార్, దరావత్ రాములు, ఊరుగొండ కుమార్, రఘు, దిలీప్, మొగులోజు దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లి విద్యార్థుల విజ్ఞాన విహారయాత్ర



**నడికూడ, జనవరి 11 (జనంసాక్షి):** నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు శనివారం రోజున లక్నవరం, రామప్ప, గణపేశ్వరాలయం ,కట్టమ్మ దేవాలయం లను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ విజ్ఞాన విహారయాత్రలకు తీసుకపోవడం వలన వారికి పరిసరాల పైన, సంస్కృతి పైన, ప్రాచీన కట్టడాల పైన, ప్రకృతి పైన ప్రత్యక్ష అనుభూతి కలుగుతుందని ,శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందనీ,ఒత్తిడి గుండె జబ్బులు, అధిక రక్తపోటుకు రాకుండా దోహదపడుతుందనీ,మానసిక ఆరోగ్యం మెరుగు పడిందనీ, మానసిక ప్రేరణను పెంచు తుందనీ,కుటుంబ సంబంధాలు మెరుగుపడతాయని, ఆనందాన్ని పెంచు తుందనీ, శ్రేయస్సును మెరుగు పరుస్తుందనీ సెలవులు పని భారం కారణంగా ఏర్పడే సమగ్రతను తగ్గిస్తాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఉపాధ్యాయులు బత్తుల రవీందర్ కంచరాజు కుమార్,రమేష్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన చేనేత కార్మికులు



**స్టేషన్ ఘన్పూర్, జనవరి 11 , (జనంసాక్షి) :**మండలంలోని శివునిపల్లి గ్రామంలో చేనేత సొసైటీ భవనంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి చేనేత కార్మికులు శనివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చేనేత సొసైటీ చైర్మన్ గుండు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చేనేత కార్మికుల కష్టాన్ని గుర్తించి వారు ఆర్థికంగా ఎదగాలని, చేనేత వృత్తి అభివృద్ధి చెందాల ని,నేతన్న పొదుపు (త్రిఫ్ట్ ఫండ్),నేతన్న భీమా, నేతన్న భరోసా(40 శాతం సబ్సిడీ) అమలు చేస్తున్నటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు , మాజీ ఉప ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరికి , ఎంపీ కడియం కావ్య కి కృతజ్ఞతలు తెలుపుతూ వారి చిత్ర పటాలకు చేనేత కార్మిక సొసైటీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పడాల యాదగిరి, చిదురాల సదానందం, ఈగల లక్ష్మీనారాయణ, బిట్ల రంగయ్య, ఎక్కలదేవి ఉప్పలయ్య, గుండు పద్మ, చింతకింది ప్రేమలత, చిట్యాల సిద్ధిరాములు,సిద్దుల వెంకటేశ్వర్లు తోపాటు చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# రజక సంఘం నూతన కమిటీ ఎన్నిక

- చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుంటాం
- మినలాపురం చెన్నయ్య. సురేష్ బాబు




**బచ్చన్నపేట, జనవరి 11 (జనంసాక్షి):** చాకలి ఐలమ్మ రజక సంఘం బచ్చన్నపేట పట్టణ అధ్యక్షులు మినలాపురం చెన్నయ్య, ఉపాధ్యక్షులు పెల్లిమెల్లి సురేష్ బాబు, ఏకగ్రీవంగా ఎన్నిక కాగా కమిటీ కార్యవర్గ సభ్యులుగా దేవంకొండ మల్లేష్, మిల్లపురం సిద్దులు, దేవరకొండ లింగయ్య , ప్రధాన కార్యదర్శిలు గా దేవరకొండ శ్రీనివాస్, పోచంపల్లి వెంకటేష్,కోశాధికారి మిల్లపురం రాజు,సలహాదారులు పోచంపల్లి రమేష్ బాబు,పోచంపల్లి శ్రీనివాస్ (బొంబాయి), దేవరకొండ బలరాం,యూత్ ప్రెసిడెంట్ పెల్లిమెల్లి భరత్ , రజక సంఘం గౌరవ అధ్యక్షులుగా, కమిటీ సమన్వయకర్త మినలాపురం సిద్దులు ను ఎన్నుకున్నారు. ఈ మేరకు చాకలి ఐలమ్మ నూతన రజక సంఘం అధ్యక్షులు మిల్లపురం చెన్నయ్య ఉపాధ్యక్షులు పెల్లిమెల్లి సురేష్ బాబు మాట్లాడుతూ... ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే బచ్చన్నపేట మండలం రజక సంఘం గత 50 సంవత్సరాల నుండి మంచి పేరు ప్రఖ్యాతలతో ముందుకు కొనసాగుతుంది కానీ కొద్ది రోజులుగా సంఘంలో జరుగుతున్న విభేదాల దృశ్య సంఘానికి అత్యంత సన్నిహితుడు చాలా కాలం సంఘానికి సేవలు అందించిన కీలక వ్యక్తి పోచంపల్లి అంజయ్య రెండు సంవత్సరాల క్రితం మరణించడంతో తనకు వారసులు లేకపోవడం తో ఇదే అదునుగా చేసుకొని ఓ వ్యక్తి సంఘంలోని కొంతమంది సభ్యులకు డబ్బులు,మద్యం ఆశ చూపించి వారిని తన వైపు తిప్పుకొని ఆస్తితోపాటు సంఘాన్ని తనగుప్పెట్లో తెచ్చుకున్నాడని తెలిపారు. సంగం పేరును భ్రష్టు పట్టించేలా సంఘంలోని కీలక వ్యక్తులుగా చలామణి అవుతున్న కొంతమంది రజక సంఘాన్ని తమ గుప్పెట్లో పెట్టుకోవడం కోసం వీరితోపాటు మరి కొంతమంది అండ దండలతో డబ్బు, మద్యం,పరపతిని చూపించి వారిని మద్యానికి బానిసలు చేసి సంఘం సమస్యలపై ఎవరైనా మాట్లాడితే తను చెప్పిన మాట వేదంగా ప్రశ్నించే వారిపై సంఘం నుండి బహిష్కరణ, జరిమానాలు వేస్తూ సంఘాన్ని ఏకచిత్రాధిపతిగా శాసించాడని బచ్చన్నపేట రజక సంఘంలోని సభ్యులు అందరూ కలిసి గతంలో సంఘం పేరుపై ఒక భవనం నిర్మించుకుంటే ఆ భవనం కూడా తన సొంతంగా భావించి సంఘంలోని సభ్యులని ఎవరిని అడగకుండా తన వ్యక్తిగత అవసరాలకు వాడుకుంటూ ఆదిపత్యాన్ని చలయిస్తున్నాడని అన్నారు .ఎవరైనా అడిగితే వారిపై దురుసుగా ప్రవర్తిస్తూ గత సంవత్సరంలో రజకుల కులదైవమైన ఈదమ్మ,మడేల్లయ్య గుడి నిర్మాణానికి జరిగిన లెక్కలు వచ్చిన విరాళాలు ఎంత ఖర్చు పెట్టారో లెక్కలు చెప్పకుండా జాప్యం చేస్తూ కాలం గడిపేస్తున్నాడని .దీనిపై ఎన్నిసార్లు ప్రశ్నించిన సమాధానం రాకపోవడంతో సంఘంలోని కీలక వ్యక్తులు అసంతృప్తితో చెంది చాకలి ఐలమ్మ పేరు మీద బచ్చన్నపేట వీరనారి చాకలి ఐలమ్మ అనే పేరు,మీద నూతన కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు. ఇకనుండి ఈ సంఘానికి సంబంధించిన కార్యకలాపాలు కొనసాగిస్తామని సంఘానికి సంబంధించిన డబ్బులు లెక్కలు ఒక కమిటీ ఏర్పాటు చేసి దానిపై పూర్తి సమగ్ర విచారణ జరిపిస్తామని రాబోయే కాలంలో సంఘం అభివృద్ధి కోసం రజకుల సమస్యలపై పోరాటం చేసి రజకుల హక్కులపై కార్యాచరణ రూపొందిస్తామని వెల్లడించరు. ఈ కార్యక్రమంలో, మినులాపురం కనకయ్య, పోచంపల్లి అంజయ్య, మినులాపురం శ్రీధర్, దేవరకొండ మల్లేష్,మేడ్చల్ వెంకటయ్య,. మినలాపురం రవి, మినలాపురం సాయిలు, మినలాపురం శ్రీహరి, మిలాపూర్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు

# సంక్రాంతి గొబ్బెమ్మలు



**చెన్నారావుపేట, జనవరి 11(జనంసాక్షి):** తెల్లారగానే సూర్యుడు తెరపైకి వస్తుంటే పక్షులు చెరువు గట్టు మీది నుండి ఆకాశంలో ఎగురుకుంటూ వస్తూ శుభోదయం శుభాకాంక్షలు అని మానవ లోకానికి చెప్పుకుంటా ప్రయాణించే వాగు కేలి నాట్లు వేస్తుంటే ఆహారానికి పోయే జనవరి మాసంలో కొత్త సంవత్సర కొత్త సంబరాల 13 భోగి 14 మకర సంక్రాంతి, 15, కనుమ పండుగలు రానే వచ్చే. సంకలు లేపకుండా ముడుచుకునే చలికి భోగి మంటలుపెట్టి కాసేపు చలిగాగి ఆవుపెండ తెచ్చి గొబ్బెమ్మలు చేసి ఇంటిముందు కళ్ళాపు చల్లిన వాకిట్లో ఆకాశంలో ఉండే చుక్కల్లాగా చుక్కలుపెట్టి ముత్యాల ముగ్గులువేసి డిజిటల్ లాంటి డిజైన్లు వేసి రతనాల లాంటి వర్ణాలు నింపి ముగ్గులో సంక్రాంతి పండుగను తెలిపే చిత్రాలు వర్ణించివేసినది. సంక్రాంతి ముగ్గుల పోటీల్లో కావేరికి ప్రథమ బహుమతి, వచ్చినది. దివ్యశ్రీకి ద్వితీయ బహుమతి వచ్చినది. ముగ్గుల మధ్యలో, కడపల మీద గొబ్బెమ్మలు పెట్టి తెల్లపిండిచెట్లు గరకపోసలు రేగిపండ్లు వడ్లు, జొన్నలు వేసి పెట్టినారు. ఇంటి ముందటికి గంగిరెద్దు వస్తే పండిన దాన్యం పెట్టగా తాత ముత్తాతల పేర్లు అడిగి తాతల పేర్ల మీద అన్ని వల్లించుకుంటా చదివే వాళ్ళ జ్ఞాపకాలు గుర్తుచేసే, సాంప్రదాయ ప్రకారం సంక్రాంతి పండుగ స్పెషల్ సకినాలు, అప్పాలు ఇవ్వలే అని అడగగానే ఒక చేతడన్ని అప్పాలు తెచ్చి ఇచ్చే జ్యోతిష్కులు జ్యోతిష్యం చెప్తాం, చిలుక పంచాంగాలు చూస్తం అని ఊళ్లోకి వస్తే కొందరు చూపించుకున్నారు. పిల్లలు,యువకులు కలిసి గ్రౌండు లోకిపోయి పతంగిలు ఆకాశంలోకి ఎగరవేసే, కుటుంబ సమేతంగా పురసతిగా పండుగ దావతు చేసుకున్నారు. ఊరు బయటకు పోయి కోడిపందాలు, ఎడ్ల పందాలను చూచి ఆనందం పొందినారు. తెల్లారి చివరిగా కనుమపండుగ చేసి ముచ్చటగా మూడు రోజుల సంక్రాంతి పండుగను సంబరాలుగా జరుపుకున్నారు కొందరు ఆనవాయితిగా వస్తున్న ఇష్టదైవమైన మల్లన్న బోనాల పండుగ చేసుకున్నారు. మొక్కులు తీర్చుకోవడానికి జాతరలకు బయలుదేరు తున్నారు.

# తెలంగాణ వడ్డెర సంఘము వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బొంత మురళి



**నర్సంపేట .జనవరి 11 (జనంసాక్షి) :**తెలంగాణ వడ్డెర సంఘము వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బొంత మురళి ఎన్నిక అయ్యారు. హైదరాబాద్ లోని గల రవీంద్ర భారతిలో స్వతంత్ర సమరయోధుడు ఒడ్డే ఓబన్న జయంతి ప్రభుత్వ అధికారిగా చేయనైనది. అందులో భాగంగా రాష్ట్ర అధ్యక్షుడు పల్లపు సమ్మయ్య ఆదేశాల మేరకు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మురళిని ఎన్నుకొన్నారు. ఎన్నిక అయిన మురళిని రాష్ట్ర ఎమ్ బిసి కార్పొరేషన్ చైర్మన్ జరిపాటి జైపాల్ చేతుల సన్మానించారు. అలాగే ఒడ్డెర ఓబన్న అవార్డ్ అందుకున్నారు. ముఖ్య అతిధులుగా టీపీసీసీ అద్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ బీసీ కమిషన్ చైర్మన్ హనుమంతరావు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి : ఎస్సై టివిఆర్ సూరి

- వాహనదారులు ప్రతి ఒక్కరు లైసెన్సులు కలిగి ఉండాలి
- పరిమితికి మించి ప్రయాణికులను వాహనంలో ఎక్కించుకోరాదు





**మంగపేట, జనవరి 11(జనంసాక్షి) :** రహదారులపై రోడ్డు ప్రమాదాలు జరగకుండా తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి అని ఎస్సై తిరునగిరి వెంకట రంగయ్య సూరి అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా శనివారం జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్, ఏఎస్పీ శివం ఉపాధ్యాయల ఆదేశాల మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్సై తిరునగిరి వెంకట రంగయ్య సూరి మండల కేంద్రంలోని చౌరస్తా నుండి కమలాపురం అంబేద్కర్ సెంటర్ వరకు ఆటోలు, ప్యాసింజర్ మ్యాజిక్‌లతో భారీ ర్యాలీని నిర్వహించి రోడ్డు భద్రత నియమాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారుడు లైసెన్సులను అలాగే తమ వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలను తప్పనిసరిగా కలిగి ఉండాలని అలాగే ఆటోలు, ప్యాసింజర్ మ్యాజిక్ వాహనాలు వేగంగా వెళ్లకుండా పరిమితికి మించి మాత్రమే ప్రయాణికులను ఎక్కించుకోవాలని వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సెకండ్ ఎస్సై సురేష్ కుమార్, ట్రైనీ ఎస్సైలు శ్రీకాంత్, మహేష్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

- శ్రీరాంపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వేణు చందర్



**నస్పూర్, జనవరి 11, (జనంసాక్షి):** ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని,అతివేగంగా,నిర్లక్ష్యంగా వాహనాలను నడిపి ప్రమాదాలకు గురికావొద్దని శ్రీరాంపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వేణు చందర్ అన్నారు. శనివారం రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపీఎస్ ఆదేశాల మేరకు శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్లో రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా వాహన డ్రైవర్లకు రోడ్డు సేఫ్టీ,ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీరాంపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వేణు చందర్ హాజరై మాట్లాడారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. వాహనాల డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్,రోడ్డు సేఫ్టీ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, అతివేగంగా వాహనాలను నడపరాదని, వాహనాలకు సంబంధించిన పత్రాలన్నీ కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఎస్ఐలు సంతోష్,లక్ష్మీ ప్రసన్న,జైపూర్ ఎస్సై శ్రీధర్, పోలీస్ సిబ్బంది, వాహనాల డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఎన్‌హెచ్ఆర్‌సి జిల్లా నూతన కమిటీ ఎన్నిక



**నెరడిగొండ జనవరి11(జనంసాక్షి):**జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్‌హెచ్ఆర్‌సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆదేశాల మేరకు శనివారం రోజున ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు రహిల్ ఖాన్ పూర్తి స్థాయి ఆదిలాబాద్ జిల్లా కమిటీని ప్రకటించారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా మరప గంగారాం, జిల్లా ఉపాధ్యక్షులుగా ఎండి ముజీబ్,రామారావు జాదవ్ లు,జిల్లా సంయుక్త కార్యదర్శిగా చునార్కర్ నేతాజీ జిల్లా అధికార ప్రతినిధిగా సాగర్ కొమ్మవార్ జిల్లా ప్రచార కార్యదర్శి పరత్వాగ్ దత్త తదితరులను నియమిస్తూ నియామక ఉత్తర్వులు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రహిల్ ఖాన్ మాట్లాడుతూ అవినీతి అక్రమాలకు తావు లేని సమాజం కోసం జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్‌హెచ్ఆర్‌సి) బలమైన లీగల్ ప్రొసీజర్ తో,ప్రోటోకాల్ సిస్టంతో పని చేస్తుందని ఆయన అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని అన్ని మండల కమిటీల నిర్మాణం పూర్తి చేసి జల్,జంగల్, జమీన్ హక్కుల కోసం పోరాట పునాదులు వేసిన చారిత్రక ఇంద్రవెల్లిలో ఆదిలాబాద్ జిల్లాస్థాయి ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయుటకు ఏర్పాటు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య రాష్ట్ర నాయకులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. భారత రాజ్యాంగ చట్టాలను అనుసరించి మా కార్యచరణ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. పెన్ను పేపర్ ద్వారా అవినీతి,అక్రమార్కులను సమాజంలో దోషులుగా నిలబెడతామని,మంచిని మానవత్వాన్ని పంచడం మా సంస్థ ప్రధాన ఉద్దేశాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతనంగా నియమితులైన జిల్లా కమిటీ నాయకులు మాట్లాడి రాష్ట్ర కమిటీ ఆదేశాలు మేరకు సంస్థ బలోపేతం కోసం కృషి చేస్తామని, పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నీతి నిజాయితీతో, చిత్తశుద్ధితో పని చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీలో నియమితులైన వారిని పలువురు మేధావులు,సామాజిక ఉద్యమకారులు అభినందించారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

◆ యువత విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి ◆ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ ◆ పెద్ది వెంకటనారాయణ గౌడ్



భీమదేవరపల్లి:జనవరి 11(జనంసాక్షి) : శారీరక దృఢత్వానికి క్రీడలు దోహదం చేస్తాయని, హన్మ కొండ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్,పెద్ది వెంకటనారాయణ గౌడ్ అన్నారు. మండలంలోని ములకనూరు హైస్కూల్ మైదానంలో భీమదేవ రపల్లి మండలం కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు జక్కుల అనిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండ లం స్థాయి.క్రికెట్ పోటీలను ముఖ్య అతిథిగా హన్మకొండ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెది వెంకటనారాయణ గౌడ్ పాల్గొని టాస్ వేసి ముదటి మ్యాచ్‌తో బ్యాట్ పట్టుకుని ప్రారంభిం చారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఆయ నకు నిర్వాహకులు శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ శారీరక,మానసిక దృఢత్వాన్ని క్రీడలు దోహదపడతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను,క్రీడాకారులను ప్రోత్స హిస్తుందని, గ్రామీణ క్రీడాకారులలో ఉన్న ప్రతిభను వెలికి చూసే ఒదుకు క్రీడలు ఎంతో ఉపయ్యోగపడతాయని తెలి పారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజ మని, ఓడిన వారు నిరాశ చెందకుండా గెలుపు కోసం ప్రయత్నంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తకొండ దేవస్థానం చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టెంపెల్లి ఐలయ్య, ఊస కోయిల ప్రకాష్, గజ్జల రమేష్,పోగుల శ్రీకాంత్,డా,ఎదులపురం తిరుపతి, డబ్బా శంకర్,సుదర్శన్ రెడ్డి, పాల్గొన్నారు.

# వికలాంగురాలికి అండగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్



**రాయపర్తి,జనవరి 11(జనంసాక్షి):**రాయపర్తి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎండి యూసుఫ్ పెద్ద కుమార్తె అనారోగ్య పరిస్థితి రీత్యా రాష్ట్ర మాజీ మంత్రి,పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆమెకు 25 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఆర్ ప్రతినిధి,ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్ నాయక్,మండల పార్టీ నాయకులు,ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు గజవెల్లి ప్రసాద్,అశ్రఫ్ పాషా,కోలా సంపత్, నేతవత్ శ్రీధర్,దేదావత్ ఉపేందర్, గట్టు ప్రవీణ్,కోట బిక్షపతి,ఎండి హుస్సేన్,సల్మాన్,పర్వతాలు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసం కోల్పోతే సరైన నిర్ణయాలు తీసుకోలేం

◆ బీసీ విద్యుత్ ఉద్యోగుల డైరీ ఆవిష్కరణలో డిఈ వై రాంబాబు



**స్టేషన్ ఘన్పూర్, జనవరి 11, (జనంసాక్షి) :** మనకెదురయ్యే పరిస్థితులను మనం నియంత్రించ లేమని,కాని ఆ పరిస్థితులను ఎలా ప్రతిస్పందిస్తామన్న ది మన చేతుల్లోనే ఉందని వాటిని పెను సమస్యల్లా చూస్తూ భయపడితే ఆత్మవిశ్వాసం కోల్పోయి సరైన నిర్ణయాలు తీసుకోలేమని,వాటిని మన ఎదుగుదలకు వచ్చిన అవకాశాల్లా భావిస్తే చురుకుగా ఆలోచించి సమర్థ నిర్ణయాలు తీసుకుంటామని,సౌంస్థ అభివృద్ధికి భేదాభిప్రాయాలు లేకుండా ప్రతి ఉద్యోగి కష్టపడాలని డిఈ ఆపరేషన్ స్టేషన్ఘన్పూర్ వై రాంబాబు అన్నారు. డివిజన్ కేంద్రంలోని డిఈ కార్యాలయంలో విద్యుత్ ఉద్యోగుల సంఘం ఘనపూర్ డివిజన్ మొదటి 2025 డైరీ, గోడ క్యాలెండర్ డిఈ ఆపరేషన్ ఘనపూర్‌వై రాంబాబు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఉద్యోగులను ఉద్దేశించి వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ ఘనపూర్ పాల్వాయి రణధీర్ రెడ్డి, ఏఈలు లక్ష్మీనారాయణ,భువనేశ్వరి,శివకుమార్,విశ్వసాహితి, బీసీ ఉద్యోగుల డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు అల్లం సదన్, వాసం శ్రీధర్, వర్కింగ్ ప్రసిడెంట్ పి సందీప్, సహాయ అధ్యక్షుడు అన్వర్ పాషా,సీనియర్ నాయకులు బి రాజ్ కుమార్, వెంకటేష్, మహేందర్, రాము, సతీష్,తారామణి, శ్రీహరి తదితర ఉద్యోగులు పాల్గొ న్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా కమిటీ ఎన్నిక

◆ జిల్లా కన్వీనర్‌గా మొలుగూరి యాకయ్య గౌడ్



**పాలకుర్తి, జనవరి 11 (జనంసాక్షి) :**తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జనగామ జిల్లా నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు, జిల్లా కన్వీనర్‌గా మండలంలోని చెన్నూరు గ్రామానికి చెందిన మొలుగురి యాకయ్య గౌడ్, జిల్లా కో కన్వీనర్‌గా నలమాస రమేష్ గౌడ్, నియోజకవర్గ కన్వీనర్‌గా సంగి వెంకన్న యాదవ్,మాటూరి. యాకయ్య గౌడ్, కోఆర్డినేటర్ నారగాని ఎల్లయ్య, పాలకుర్తి మండల అధ్యక్షులు అనుముల అంజీరావు. ఉపాధ్యక్షులు మామిండ్ల సోమయ్య, జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు కారు పోతుల. సోమయ్య, బలుగుల సోమ నరసయ్య, మండల కార్యదర్శిగా గుగ్గిళ్ళ ఎల్లయ్య, ప్రెస్ ఇన్చార్జిగా కారు పోతుల.శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా కన్వీనర్ ములుగురి యాకయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికి 250 గజాల ఇంటి స్థలంతో పాటు నిర్మాణ ఖర్చు భరించాలని, ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రతి ఉద్యమకారులకి 25 వేల పెన్షన్ ప్రకటించాలని, ప్రభుత్వాన్ని కోరారు, త్వరలోనే స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి సహకారంతో ఉద్యమకారులు అంతా ఏకమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్లను వివరిస్తామన్నారు.

# మొదలైన సంక్రాంతి సందడి



**పాలకుర్తి, జనవరి 11 (జనంసాక్షి) :** సంక్రాంతి అంటేనే పిండి వంటలు ఘుమఘుమ లాడుతాయి. సకినాలు, గ్యారెలు, అరిసెలు, మడుగులు, లడ్డూలు, కారప్పూస ఇలా ఎన్నెన్నో పిండి వంటలు నోరూరిస్తాయి. మూడు రోజుల సంక్రాంతి పండుగ కోసం పిండి వంటల తయారీలో మండలంలోని అన్ని గ్రామాల్లో సంక్రాంతి సందడి ప్రారంభమైంది, మహిళలు బిజిబిజిగా కనిపిస్తున్నారు. సంక్రాంతి అంటేనే ముఖ్యంగా సకినాలు, అరిసెలు, గారెలు, బూరెలు, తయారు చేసుకుంటారు, పండుగ వచ్చిందంటే ఏ ఇంటిలో చూసినా పిండి వంటలు ప్రత్యక్షమవుతాయి, సంక్రాంతి పండుగ కోసం మూడు రోజుల ముందు నుంచే పిండి వంటల తయారు జోరందుకుంది, పాఠశాలలకు సెలవులు ఇవ్వడంతో పట్టణాల నుంచి ప్రజలు గ్రామాలకు చేరుతున్నారు.

# మున్నూరుకాపుల సంకేమానికి కృషి చేద్దాం

◆ మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్




**నిర్మల్ బ్యూరో, జనవరి11,(జనంసాక్షి) :**మున్నూరు కాపు సంఘం అభివృద్ధి కొరకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో యం. సి లింగన్న అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన తెలంగాణ మున్నూరు కాపు ఉద్యోగుల ,ఉపాధ్యాయుల మరియు విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం నిర్మల్ జిల్లా సమన్వయ సమావేశానికి నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపుల అభివృద్ధికి మనమంతా ఐక్యత చాటాలని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి మున్నూరుకాపు కార్పొరేషన్ నిధులు మంజూరు చేయాలని కోరుదామని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోమున్నూరు కాపు సంఘ సభ్యులు,రావుల రాంనాథ్, సుదర్శన్, రాజేశ్వర్,లోలం గంగన్న ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సందర్భంగా రంగవల్లి



రామకృష్ణాపూర్, జనవరి 11(జనంసాక్షి): పట్టణంలో సెయింట్ జోసెఫ్ హైస్కూల్లో సంక్రాంతి సందర్భంగా శనివారం నాడు విద్యార్థులు, ఉపాధ్యాయులు రంగవల్లి నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఈదునూరి సారంగరావు మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలను భవిష్య తరాలకు అందించే ఉద్దేశంతో రంగవల్లి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. అన్ని తరగతుల విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా వివిధ రకాలైన ముగ్గులు వేసి చూపరులను అలరించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సిద్ధార్థలో ఘనంగా ముందస్తుగా సంక్రాంతి పండుగ వేడుకలు

◆ ముగ్గుల పోటీల విజేతలకు నగదు బహుమతుల పంపిణీ





**చెన్నారావుపేట,(జనంసాక్షి):** చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్ లో ముందస్తుగా సంక్రాంతి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో భోగి మంటలు వేసి ఆటపాటలను నిర్వహించడం జరిగింది. అదేవిధంగా సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి మహిళలకు బహుమ తులు అందించారు మొదటి బహుమతి ఎం. సింధు రూ. 3 వేల16, ద్వితీయ బహుమతి కుండె లావణ్య రూ.2 వేల 16, తృతీయ బహుమతి యాట శ్రావణి రూ.1016, కన్సోలేషన్ బహుమతులు పులి మయూరి, నిమ్మ మౌనిక, సిహెచ్. రచనలకు రూ. 516లను అందించడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. సంక్రాంతి పండుగ గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ విద్యా సంస్థల చైర్మన్ విజయ కంది గోపాల్ రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయుడు మూర్తి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, మహిళలు పాల్గొన్నారు.

# కొలిచిన వారికి కొంగుబంగారం

**◆ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ◆ లింగగిరిలో 12,13,14,15 నాలుగు రోజులపాటు జాతర ◆ మొక్కులు చెల్లించుకోనున్న భక్తులు**







**చెన్నారావుపేట, జనవరి 11 (జనంసాక్షి):** చెన్నారావుపేట మండలంలోని లింగగిరి గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి కొలిచిన వారికి కొంగుబంగారంగా నిలుస్తున్నాడు. ప్రతి ఏడాది సంక్రాంతి పర్వదినం సందర్భంగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి జాతర అత్యంత వైభోపేతంగా ప్రారంభమవుతుంది. ఈనెల 12 నుండి 15 వరకు నాలుగు రోజుల పాటు అంగరంగ వైభవంగా గుట్టపై జాతర జరగనుంది. గ్రామంలోని గుట్టపై జరిగే జాతరకు భక్తులు వేల సంఖ్యలో హాజరుకానున్నారు. ఈనెల 12 న ఆదివారం వార్షికోత్సవం, గణపతి పూజ, పుణ్యావాచనము, స్వామి అభిషేక మహోత్సవం, మహా దాశీర్వచనం, 13న సోమవారం భోగి రోజున స్వామివారి గోదా దేవి కళ్యాణ మహోత్సవం, 14న మంగళవారం మకర సంక్రాంతి రోజున మహా జాతర ప్రారంభం, స్వామివారికి అభిషేకం, బండ్లు తిరుగుట, కోలాటాలు, నృత్య ప్రదర్శన, భక్తులు స్వామివారిని దర్శించుకోవడం, 15న బుధవారం కనుమ రోజున హస్తనామ, కుంకుమ పూజ, పదక్కుం వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అనంతరం స్వామి వారి రథం సాయంత్రం గ్రామంలో తిరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్, ఆలయ నిర్మాణ దాత దొడ్డ మోహన్ రావు, ఆలయ ఇన్చార్జి, గ్రామ మాజీ సర్పంచ్ మాదారపు భాస్కర్, ఆలయ కమిటీ బాధ్యులు మల్లం సాగర్, చిందం కుమార్, చీకటి పెద్దరాజు, అనుముల శ్రీనివాస్, సాధబోయిన రాజు, అశోక్, అనుముల అశోక్, కుక్కల అశోక్, ఓరుగంటి ప్రభాకర్ రావులు తెలిపారు. ఈ జాతరకు చుట్టుపక్కల గ్రామాల నుండే కాక దూర ప్రాంతాల నుండి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ తమ మొక్కులు చెల్లించుకుంటారు.

**జాతరలో ఏర్పాట్లు పూర్తి** జాతరలో తగిన ఏర్పాట్లు అన్నింటిని పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ బాధ్యులు తెలిపారు. గుట్టపై ఉన్న స్వామివారి ఆలయానికి మిరుమిట్లు గొలిపే లైటింగ్స్ తో ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా సౌండ్స్, లైటింగ్స్, దుకాణాల కోసం ఏర్పాట్లు, భక్తులకు త్రాగునీటి సౌకర్యం లాంటి ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. అలాగే భక్తులు ఇబ్బందులు పడకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వాలంటీర్లను నియమిస్తున్నామని భక్తులు అన్ని విధాలుగా సహకరించాలని కోరారు.





**నాలుగు రోజులపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు** సముద్రాల సుదర్శన చార్యులు, ఆలయ ప్రధాన అర్చకులు, లింగగిరి. ఈనెల 12న ఆదివారం నుండి 15న బుధవారం వరకు నాలుగు రోజులపాటు జాతర జరగనుంది. నాలుగు రోజులపాటు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి గుడిలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. 14న మంగళవారం మకర సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మహా జాతర ప్రారంభమవుతుంది.

**ప్రతి యేటా అత్యంత వైభోపేతంగా జాతర** ఆలయ ఇన్చార్జి, గ్రామ మాజీ సర్పంచ్, మాదారపు భాస్కర్. ప్రతి ఏడాది సంక్రాంతి పండుగను పురస్కరించుకొని లింగగిరి గుట్టపై అత్యంత వైభోపెతంగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి జాతర ప్రారంభమవుతుంది. ఈ జాతరకు వేలాదిమంది భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించుకుంటారు. ఇప్పటికే జాతరలో భక్తులకు తగిన ఏర్పాట్లన్ని పూర్తి చేశాం.

# క్రీడాకారులకు వాలీబాల్ కిట్ ను పంపిణి చేసిన

**◆ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు**





**ఏటూరునాగారం, జనవరి 11(జనంసాక్షి) :** మండలంలోని రాంపూర్ గ్రామ యువ క్రీడాకారులకు మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచన మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల సహకారంతో రాంపూర్ యువ క్రీడాకారులకు ప్రోత్సాహంతో వాలీబాల్ కిట్ను మండల కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ ఖలీల్ ఖాన్, జిల్లా పార్టీ కార్యదర్శి గుడ్ల దేవేందర్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ దేవులపల్లి విజయ్ కుమార్, జిల్లా ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి కొండగోర్ల పోషయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డొంగిరి మధు, ముజామిల్, మండల సహాయ కార్యదర్శి ఈసం జనార్ధన్, సోనప కిరణ్, గ్రామ కమిటీ అధ్యక్షులు, తొలేం అర్జున్, రొయ్యూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కావిరి మొండయ్య, శంకరాజ్ పల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు కొండగోర్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, కన్నాయిగూడెం మండల అధ్యక్షుడు ఎండీ అప్సర్ పాషా, బ్లాక్ అధ్యక్షులు వసంత శ్రీనివాస్, జిల్లా యూత్ కార్యదర్శి ఎండీ గౌస్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, మండల, టౌన్ వర్కింగ్ సరికొప్పుల శ్రీనివాస్, కొండర్ల మోహన్, జాడి సత్యనారాయణ, కె నర్సింహులు, జోడే నరసయ్య, శ్రీకాంత్, సాయిని ప్రవీణ్, ప్రభాకర్, కావిరి రాజేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంజీఎం హైస్కూల్లో వైభవంగా సంక్రాంతి సంబరాలు



**గణపురం, జనవరి 11 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ప్రకటించిన తరుణంలో చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎంజీఎం హైస్కూల్ యందు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం రంగవల్లి, పతంగి పోటీలు నిర్వహించారు మరియు విద్యార్థులకు భోగి పళ్ళ పోసి రంగ వల్లులతో, హరిదాసులతో, భోగిమం టలతో, వివిధ రకాల నృత్య ప్రదర్శనలు చేస్తూ, గాలిపటాలు ఎగురవేస్తూ పండుగ వాతావరణం నెలకొల్పారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ తెలుగువారి ఆచార వ్యవహారాల సంపద సంక్రాంతి అని, మా విద్యాసంస్థకు విద్యార్థుల తల్లిదండ్రులు పోషక మహాశయులు కావున వారి ఆనందోత్సవాల కోసం రంగవల్లులు,పతంగి పోటీల వంటి వినూత్న కార్యక్రమం చేపట్టి రంగవల్లిలో గెలుపొందిన పాఠశాల పేరెంట్స్ కోడగాని అపర్ణ మొదటి బహుమతి 2116/–, రఘుసాల రమాదేవి రెండవ బహుమతి 1116/–, దుంప ఉమాదేవి, మూడవ బహుమతి 516/– గా వారికి అందజేశారు. తదనంతరం బొమ్మలకొలువు ఏర్పాటు చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్, యాకేష్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# మ్మ సంఘం భవనం ప్రారంభం



**ఖానాపురం, జనవరి 11 (జనంసాక్షి) :** కాకతీయ కమ్మ సంఘం ఖానాపురం మండల కేంద్రంలో కమ్మ సంఘం నూతన భవనమును కమ్మ సంఘం మండల శాఖ అధ్యక్షులు దేవినేని వేణు కృష్ణ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఖానాపురం మండల కేంద్రంతో పాటు రామ లింగయ్య పల్లె నూతనంగా నిర్మించుకున్నటువంటి ఆఫీసు భవనమును ప్రారంభోత్సవం చేయడం జరిగింది. వైకుంఠ ఏకాదశి రోజున ఆ దేవదేవుని ఆశీస్సులతో దేవినేని వేణు కృష్ణ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కమ్మ సంఘ పూర్వ అధ్యక్షులు దేవినేని వెంకట ప్రసాద్ రావు ప్రతినిధులు పాల్గొన్నారు.

# కత్తి తిరుపతమ్మకు నివాళులర్పించిన ప్రముఖులు



**నర్సంపేట, జనవరి 11 (జనంసాక్షి) :**నర్సంపేట పట్టణంలో ఏఐసీసీ నేషనల్ కోఆర్డినేటర్ కత్తి వెంకటస్వామి మాతృమూర్తి కీ. శే. కత్తి తిరుపతమ్మ సంవత్సరీకం సందర్భంగా వారి మాతృమూర్తికి గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ అధ్యక్షుడు రామగౌని సుధాకర్ గౌడ్, మోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతల రమేష్ గౌడ్, గీసుకొండ మాజీ ఎంపీపీ, టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ భీమగాని సౌజన్య రామచందర్ గౌడ్, బిసి సంక్షేమ సంఘం జిల్లా ఇన్చార్జ్ సోల్తి సారయ్య గౌడ్ లు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు కత్తి మల్లయ్య గౌడ్, కత్తి జనార్ధన్ గౌడ్ బంధుమిత్రులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గురజాల మాజీ సర్పంచ్ గోడిశాల మమతా సదానందం గౌడ్, కత్తి వెంకన్న గౌడ్, వేముల సాంబయ్య గౌడ్, గిరిగాని సాంబయ్య గౌడ్, దుర్గేష్ గౌడ్, సుభాష్ గౌడ్, గిరగని చంద్రమౌళి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వేదలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**పరకాల, జనవరి 11 (జనంసాక్షి):**శాయంపేట మండలం పెద్ద కోడెపాక గ్రామానికి చెందిన శ్రీ వేద పాఠశాలలో శనివారం రోజు అంగరంగ వైభవంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల తల్లులు ముగ్గుల పోటీలో పాల్గొని చూడ చక్కని రంగవల్లులతో అలరించారు. అదేవిధంగా పిల్లలకు భోగి పండ్లతో ఆశీర్వచనం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల తల్లిదండ్రులు మార్క అరుణ, జ్యోతి, రాజేశ్వరి, దేవిక, దేవేంద్ర, అనిత, భవాని, ఉపాధ్యాయులు వేద, ప్రియాంక, కీర్తి రెడ్డి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కారుణ్య జ్యోతి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు



**నల్లబెల్లి, జనవరి 11(జనంసాక్షి):** మండల కేంద్రంలోని కారుణ్య జ్యోతి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థినీలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అలాగే విద్యార్థులకు గాలిపటాలు ఎగరవేసే పోటీలను పెట్టారు. విద్యార్థులు సంక్రాంత్రి బోనాలు చేసి పాఠశాలలో పండగ వారణాన్ని నెల కొల్పారు. ఈ వేడుకలో పాఠశాల ప్రిన్సిపల్ ఉషారాణి, కరస్పాండెంట్ మరి యాదాస్, ఉపాధ్యాయనీలు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### సంక్రాంతి సెలవుల సమయంలో

## పిల్లలపై శ్రద్ధ వహించండి ప్రమాదలను నివారించండి

◆ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కీసర రమేష్ రెడ్డి,లింగాల మహేష్

**మరిపెడ, జనవరి 11 (జనంసాక్షి) :**పాఠశాలలకు సెలవులు రావడంతో పిల్లల పట్ల తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా ఉండాలని,ఎంత పనిలో ఉన్నా సరే పిల్లలపై ఓ కన్నేసి ఉంచాలని పిఆర్టీయూ మరిపెడ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కీసర రమేష్ రెడ్డి,లింగాల మహేష్ గౌడ్ లు ఒక ప్రకటనలో విధ్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు.పిల్లల పట్ల అప్రమత్తంగా లేకుంటే వారు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని వారు అన్నారు.పిల్లలను బావుల్లో, చెరువుల్లో ఈత కొట్టేందుకు పంపించొద్దని,ఈత నేర్పించాల్సిన అవసరమైతే తామే స్వయంగా వారికి తోడుగా వెళ్లలని అన్నారు. మొబైల్ ఫోన్లు, ట్యాబ్‌లు వారికి ఇవ్వొద్దని,ఇవ్వాల్సిన అవసరం అయితే మీ కనుచూపు మేరలోనే ఉండే విధంగా ఏర్పాటు చేయాలి అని అన్నారు.ఇంట్లో పెద్దలతో పిల్లలు ఎక్కువ సమయం గడిపేలా చూడాలని,వీలైనంత వరకు పిల్లలను ఇంట్లోనే ఉంచుకుని మన సంస్కృతి, సంప్రదాయాలను నేర్పించాలని,ఖాళీగా ఉంచకుండా పిల్లలకు ఆసక్తి గల అంశాలపై (డ్యాన్సు, సంగీతం) అవసరమైన అంశాలపై శిక్షణ ఇప్పించాలని,తల్లిదండ్రులు తమ పిల్లలని రేపటి పౌరులుగా తీర్చిదిద్దాలి అని వారు అన్నారు.

## స్వయం ఉపాధితో యువత అభివృద్ధి చెందాలి

◆ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అల్వాల వీరయ్య



**మరిపెడ, జనవరి 11 (జనంసాక్షి) :**స్వయం ఉపాధితో యువతి యువకులు అభివృద్ధి కావాలని సిపిఎం మహబూబాద్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అల్వాల వీరయ్య యువతకు పిలుపునిచ్చారు జనవరి 11న శనివారం రోజున మరిపెడ మండల కేంద్రంలో శ్రీలక్ష్మి సాయి తేజ ఎంటర్ప్రైజెస్ షాపును బోడ పట్ల రాజశేఖర్ స్వయం ఉపాధి కోసం ఏర్పాటు చేసుకోగా ఆ షాపును శేఖర్ తల్లి బోర పట్ల లక్ష్మమ్మ ప్రారంభించారు అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అల్వాల వీరయ్య మాట్లాడుతూ యువతీ యువకులు మత్తు పదార్థాలకు చెడు వ్యసనాలకు లోను కాకుండా కుటుంబం సమాజ సేవ దేశభక్తి అభ్యుదయ భావాలు కలిగి మంచి లక్షణాలతో ముందు సాగాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం మరిపెడ మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్ మండల కమిటీ సభ్యులు కందాల రమేష్ రైతు సంఘం మండల నాయకులు అల్లి శ్రీనివాస్ రెడ్డి గుండెపుడి శాఖ కార్యదర్శి షేక్ షరీఫ్ తిర్నాయపాలెం సిపిఎం మండల నాయకులు కొలిశెట్టి స్వామి వెంకటేశ్వర్లు నాగరాజు సుధాకర్ గణేష్ వెంకటేష్ మరిపెడ సిపిఎం టౌన్ కార్యదర్శి దొంతు సోమన్న కెవిపిఎస్ మండల నాయకులు బాణాల ఎల్లయ్య బంధుమిత్రులు వెంకన్న బాబు మల్లయ్య ఉపేందర్ పాల్గొన్నారు

## జర్నలిస్టు ముఖేష్ చంద్రకర్ హత్యను ప్రజా సంఘాల ఖండన

◆ జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలి ◆ ప్రజా సంఘాల నాయకులు డిమాండ్



**కాటారం, జనవరి 11(జనంసాక్షి):** కాటారంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పత్రిక విలేకర్ల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు పీక కిరణ్ రాదండి దేవేందర్ కామర గట్టయ్య మాట్లాడుతూ, దేశంలో నానాటికి పత్రిక స్వేచ్ఛ దిగజారుతున్నదని నిజాన్ని నిర్భయంగా వెల్లడించే జర్నలిస్టులపై దాడులు, హత్యలు జరుగుతున్నాయని దీంట్లో భాగంగానే చంద్రకర్ హత్య జరిగిందని పేర్కొన్నారు. చత్తీస్గడ్ రాష్ట్రం బస్తర్లో ఫ్రీలాన్స్ జర్నలిస్టు ముకేశ్ చంద్రకర్ బస్తర్ జంక్షన్ పేరిట యూట్యూబ్ ఛానల్ ద్వారా అక్కడి ఆదివాసి ప్రజలపై ప్రభుత్వాలు కొనసాగిస్తున్న మారణకాండను, అభివృద్ధి పేరుతో రాష్ట్రంలోని ఖనిజ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతున్న విధానాన్ని తన వార్తలు ద్వారా సమాజానికి తెలియజేస్తున్నాడని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పత్రిక స్వేచ్ఛ కోసం ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తూలిది హిందూ ఎడిటర్‌లి రామ్, హక్కుల నాయకులు ప్రశాంత్ భూషన్ లు సుప్రీంకోర్టుకు వెళ్లిన విషయాన్ని మరవరాదని అన్నారు. ప్రభుత్వ విధానాలు ప్రశ్నించినందుకు గతంలో కల్బురి, గౌరీ లంకేష్ మొదలు ఇప్పుడు చంద్రకర్ వరకు ఎందరో జర్నలిస్టులు అసలు బాసారని అన్నారు. గతంలో గుజరాత్ మారణహోమం గురించి ప్రసారాలు చేసినందుకు బీబీసీ యాజమాన్యంపై ఐటి దాడులు చేసి భయభ్రాంతులకు గురిచేసారని, ది హిందూ, ది వైర్, న్యూస్ క్లిక్ మీడియాలకు విదేశాల నుండి నిధులు వస్తున్నాయని తప్పులు కేసులతో అనేక ఆంక్షాలు విధించారని అన్నారు.ఇప్పటికైనా దేశ వ్యాప్తంగా జర్నలిస్టుల పైన పైన జరుగుతున్న దాడులను, హత్యలను అరికట్టాలని, జర్నలిస్టుల భద్రత కోసం కఠినమైన ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఫ్రీలాన్స్ జర్నలిస్టు చంద్రకర్ హత్య కేసు నిందుతులను కఠినంగా శిక్షించాలని, మృతుడు కుటుంబానికి 10 కోట్ల ఎక్స్ గ్రేషియో చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు గట్ల రాజయ్య ముంజల బిక్షపతి లక్ష్మీనారాయణ యుగంధర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి

◆ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో లక్షెట్టిపేట ఎస్సైకి వినతి పత్రం



**లక్షేటిపేట, జనవరి11 (జనంసాక్షి) :**లక్షేటిపేట పట్టణంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని, అంబేద్కర్ చౌరస్తాలో ఆర్టీసీ బస్సులు నిబంధనలు పాటించేల చర్యలు చేపట్టాలని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు తొగరు రాజు కోరారు. శనివారం అంబేద్కర్ యువజన సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎస్సై పి.సతీష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతు పట్టణంలో ప్రధాన కూడళ్ళయిన అంబేద్కర్ చౌరస్తా, గాంధీ చౌక్, పాత బస్టాండ్ ఏరియాల్లో నిత్యం వాహనాల రద్దీ కొనసాగుతుందని, వారసంతల రోజు ప్రజలు, వాహనాల రద్దీ మరీ ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ ట్రాఫిక్ ను నియంత్రించాలని కోరారు. భారీ వాహనాలు రోడ్డుపై నిలిపి లోడింగ్, అన్ లోడింగ్ చేయడంతో వాహన దారులకు ఇబ్బందిగా మారిందన్నారు. అంబేద్కర్ చౌరస్తాలో ఆర్టీసీ బస్సులు నడిరోడ్డుపై ఆగడం వల్ల వెనక నుండి వచ్చే వారికీ ఇబ్బందిగా ఉందన్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం భారీ ట్రాఫిక్ ఉంటుందని, వెంటనే ఆర్టీసీ బస్సులు దూరంగా ఆపాలని కోరారు. నిబంధనలు పాటించేలా చర్యలు చేపట్టాలని ఎస్ఐను కోరారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ నిబంధనల మేరకే వారసంత కొనసాగేలా చర్యలు చేపడుతామని, ఇద్దరు పోలీసులను నియమిస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర నాయకులు దమ్మ నారాయణ, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రట రీ చిప్పకుర్తి నారాయణ, జిల్లా నాయకులు మాలెం చిన్నన్న, సీనియర్ నాయకులు భూపెల్లి మల్లేష్, జక్కుల రాజలింగు, మినుముల జనార్ధన్, మండల గౌరవ సలహాదారు లింగంపల్లి వెంకటేష్, ఉపాధ్య క్షులు భైరం లింగన్న, వేల్పుల ప్రేమ్ సాగర్, మహేందర్, పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి రమేష్, ఉపాధ్యక్షులు లింగంపల్లి సుధాక ర్, కండె మొగిలి, అడ్లూరి శివకుమార్, మంచాల కుమార్, చాతరాజు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ అధ్యక్షుడుని కలిసిన ఝాన్సీరెడ్డి



**పాలకుర్తి, జనవరి 11(జనంసాక్షి) :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను శనివారం హైదరాబాద్లో పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు, ఈ సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని మహేష్ కుమార్ గౌడ్ ఝాన్సీరెడ్డికి దిశ నిర్దేశం చేశారు. అనంతరం ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అత్యధిక స్థానాల్లో విజయ దుందుడి మోగించేలా పని చేయాలని సూచించినట్లు తెలి పారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పని చేసేలా దృష్టి పెట్టాలని మహేష్ కుమార్ గౌడ్ పలు సూచనలు చేశారని ఆమె తెలిపారు, నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరికి పీసీసీ అధ్యక్షుడి సహకారాలు అందించాలని కోరినట్లు తెలిపారు, నియోజక వర్గాన్ని అన్ని రంగాలను అభివృద్ధిలో ముందుంచేందుకు మహేష్ కుమార్ గౌడ్ పూర్తి సహాయ సహకారం ఉంటోందని అన్నారని తెలిపారు.

## ఘనంగా శ్రీ వడ్డే ఓబన్న జయంతి



**ములుగు ప్రతినిధి, జనవరి 11(జనంసాక్షి) :** శ్రీ వడ్డే ఓబన్న జయంతి పురస్కరించుకొని సంక్షేమ భవన్, ములుగు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సిహెచ్ రవీందర్ రెడ్డి అధ్వార్యంలో " శ్రీ వడ్డే ఓబన్న " జయంతిని సంక్షేమభావనము నందు ఘనంగా నిర్వహించినారు. శ్రీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ వడ్డే ఓబన్న భారతదేశ దేశభక్తి చరిత్రలో సముచిత ఖ్యాతిని పొందారని కోనియాడరు. ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన వారు తెలంగాణ వడ్డెర సంఘ అద్యక్షులు గండికోట వెంకటస్వామి, మండల సంఘ అధక్షులు గొల్లెన సంతోష్, రాజు, శ్రీనువాసు మరియు బిసి వెల్ఫేర్ శాఖ ఉద్యోగులు రేణుక, మానస, సరిత, కుమారస్వామి, ప్రతాప్, జి గోపాల్ చారి, గణేష్ నాలుగవ తరగతుల ఉద్యోగులు, విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

## గుడ్ షెఫర్డ్ హైస్కూల్‌లో సంక్రాంతి ముగ్గుల పోటీలు



**చెన్నారావుపేట, జనవరి 11 (జనంసాక్షి):** మండలంలోని పాపయ్యపేట గ్రామంలో గుడ్ షెఫర్డ్ హైస్కూల్‌లో సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు జోసఫ్ విజయ్ మాట్లాడుతూ విద్యార్థులకు తెలంగాణలోని సంస్కృతి, సాంప్రదాయాలను తెలియజేసేలా పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీని నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాలలో ముందుండాలని సూచించారు. ముగ్గుల పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు, రత్నం, శ్రీనివాస్, శంకర్ బాబు, శంకర్, రవీందర్, రామ్ చందర్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు సంక్రాంతి సంబరాలు



**రామకృష్ణాపూర్, జనవరి 11(జనంసాక్షి):** స్థానిక తవక్కల్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. సంబరాలలో భాగంగా పాఠశాల పేరెంట్స్ కు, జిల్లాలోని పలు ప్రైవేట్ పాఠశాలల టీచర్స్‌కు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తవక్కల్ విద్యా సంస్థల ఛైర్మన్ అబ్దుల్ అజీజ్, అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మెన్, పట్టభద్రుల ఎం ఎల్ సి అభ్యర్థి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిలు మాట్లాడుతూ అందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న టీచర్స్ సమస్యలు నిరుద్యోగులైన పట్టభద్రుల సమస్యలు తీరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాస్మా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. రాజేంద్రపాని, ట్రాస్మా జిల్లా జనరల్ సెక్రటరీ శ్యామ్ సుందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉపేందర్, ట్రాస్మా నాయకులు, క్యాతన్ పల్లి మునిసిపల్ చైర్మన్ జంగం కళ, వైస్ ఛైర్మన్ సాగర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి ముఖ్య అతిథులు బహుమతి ప్రధానం చేశారు.

# వివాదంలో నీటి పారుదల శాఖ కాలి స్థలం

◆ కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకులు వాట్సాప్ లో తీవ్ర విమర్శలు

**బోథ్ జనవరి 10(జనంసాక్షి) :**మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందున్న నీటి పారుదల శాఖ కాలి స్థలం వివాదాల్లో చిక్కుకుంది. వివరాల్లో కెళ్తే బోథ్ ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయం ముందు ఎంఎల్ఏ అనుచరులు కాలి స్థలాన్ని కబ్జా చేస్తున్నట్లు మండల కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు.కాలి స్థలంలో నిర్మాణం చేపట్టడానికి గుంతలు తవ్వినట్లు తెలిపారు.వెంటనే నీటి పారుదల శాఖ అధికారులకు సమాచారం అందించగా అక్కడ చెప్పటబోయే నిర్మాణంకు మాకు తెలీదు అనట్లు బదులిచ్చారు.దిని పై కాంగ్రెస్ నాయకులు పూర్తి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. దీనికి బిఆర్ఎస్ నాయకులు బదులిస్తూ కాంగ్రెస్ నాయకులపై తీవ్ర విమర్శలు చేశారు. .ప్రజల సౌకర్యాల దృశ్య క్యాంపు కార్యాలయం ముందర ఉన్న నీటి పారుదల ఖాళీ స్థలంలో గార్డెన్ పార్కింగ్ కొరకు అభివృద్ధి పనులు అధికారికంగా చేపడుతున్నట్లు తెలిపారు. దీనిని కాంగ్రెస్ నాయకులు రాజకీయ లబ్ధి కోసం ఎంఎల్ఏపై నిందలు మోపడం సరికాదన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయడం చేతకాదు కానీ అభివృద్ధి పనులు అడ్డుకోవడంలో కాంగ్రెస్ నాయకులు ముందు ఒటారని విమర్శించారు.

## నాపాక సర్వతోభద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**చిట్యాల, జనవరి 11 (జనంసాక్షి) :** మండలంలోని నైన్పాక గ్రామంలో గత రెండు రోజులుగా నాపాక సర్వతోభద్ర దేవస్థానం(ఆది ఏకశిలా క్షేత్రం) జాతర బ్రహ్మోత్సవములు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. కాగా శనివారం సాయంత్రం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి పాల్గొన్నారు. ముందుగా ఆలయ అర్చకులు, కాంగ్రెస్ నేతలు, గ్రామస్తులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాపాక ఆలయ అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం పలువురు ఎమ్మెల్యేకు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ,కాంగ్రెస్ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి ,జిల్లా నాయకులు ముఖిరాల మధువంశీకృష్ణ, దొడ్డి కిష్టయ్య, రాజకోమురు, ఆలయ చైర్మన్ యాదండ్ల రాజయ్య ,అర్చకులు పెండ్యాల ప్రభాకర చార్యులు, మియాపురం రమేష్ చార్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ టి మండల అధ్యక్షుడిగా చింత ప్రవీణ్ కుమార్ మాదిగ



**స్టేషన్ ఘన్పూర్, జనవరి 11 , (జనంసాక్షి) :** మాదిగ రాజకీయ పోరాట సమితి తెలంగాణ (ఎమ్మార్పీఎస్ టి) వ్యవస్థాపక అధ్యక్షుడు చిట్టుపాక ప్రభాకర్ మాదిగ ఆదేశాల మేరకు మాదిగ జాతి ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ టిని బలోపేతానికి జనగాం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల కరుణాకర్ మాదిగ ఆధ్వర్యంలో మండల కేంద్రానికి చెందిన చింత ప్రవీణ్ కుమార్ మాదిగని స్టేషన్ గణపుర్ మండల అధ్యక్షుడి గా నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట సోషియల్ మీడియ కన్వీనర్ జేరిపోతుల విల్సన్ మాదిగ హాజరై మాట్లాడుతూ తెలంగాణరాష్ట్ర ముఖ్య మంత్రి ఆలస్యం చేయకుండా ఎస్సీ వర్గీకరణను వెంట నే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమించబడిన ఎమ్మార్పీఎస్ టి మండల అధ్యక్షుడు చింత ప్రవీణ్ కుమార్ మాదిగ మాట్లాడుతూ మాదిగ రాజకీయ పోరాటసమితి తెలం గాణ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.తనకు ఈ అవకాశం కల్పించిన ఎమ్మార్పీఎస్ టి వ్యవస్థాపక అధ్యక్షుడు చిట్టుపాక ప్రభాకర్,రాష్ట్ర ప్రధానకార్యదర్శి జేరిపోతుల విల్సన్,జిల్లా అధ్యక్షుడు ఎడ్ల కరుణాకర్, జిల్లా మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలి పారు.ఈకార్యక్రమంలో హనుమకొండ జిల్లాఅధ్యక్షుడు ఎడ్ల సమయం మాదిగ, రాజారపు జయపాల్ మాదిగ, చింత రవి, సింగపూర్ అనిల్,గాదె వెంకటేష్, తదితరు లు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు ఆంగోత్ సుగుణ



**కాటారం, జనవరి 11(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలుగా ఎన్నికైన ఆంగోత్ సుగుణ ఎన్నికైన సందర్భంగా మంత్రివర్యులు శ్రీధర్ బాబుకు శాలువాతో సన్మానం చేసి స్వీట్ తినిపించారు.సుగుణ గారు మాట్లాడుతూ మంత్రివర్యులు శ్రీధర్ బాబు యువ నాయకులు శ్రీను బాబు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు, భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ బలోపేతనికి కృషిచేస్తాను అని తెలిపారు.ఈ కార్యక్రమం లో కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మహాదేవపూర్ మాజీ ఎంపీపీ రాణిబాయి కాటారం మండల సర్పంచుల ఫోరమ్ మాజీ అధ్యక్షులు తెప్పల దేవేందర్ రెడ్డి, కాటారం మండల ఎంపీటీసీల ఫోరమ్ మాజీ అధ్యక్షులు మహేష్ రవీందర్ రావు, అజ్మీర రఘురాం నాయక్ , ఐలినేని నవీన్ రావు,వేమూనూరి రమేష్ రెడ్డి, కుంభం రమేష్ రెడ్డి, తెప్పల ప్రభాకర్ రెడ్డి, బాసాని రఘువీర్,కోసరి భాస్కర్,అజ్మీర కిషన్ నాయక్,భాగ్యలక్ష్మి,శనిగరం ముత్తయ్య,ఆత్మకూరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రంగసాయిపేటలో మహిళల ఆటల పోటీలు



**వరంగల్ ఈస్ట్, జనవరి 11 (జనంసాక్షి) :**వరంగల్ నగరంలోని రంగసాయిపేట సగర మహిళా సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా మహిళలు ఆటల పోటీలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కబడ్డీ, తగ్గ ఫర్, మొదలైన ఆటలు ఆడి విజేతలకు బహుమతులు ప్రధానం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బర్ల అర్చన, కోదీపాక మంజుల ,మర్క సునీత, ముసిని పెల్లి జమున, కోడిపాక రమాదేవి, రమ, రమ, సోమ స్వప్న స్వాతి, శ్రీదేవి, రజిత, బర్ల వర్షిని రాగిణి రిస్తా రాజశ్రీ పాల్గొన్నారు.

## సీనియర్ డ్రైవర్ మృతి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన తోటి డ్రైవర్లు



**మరిపెడ,(జనంసాక్షి) :** మరిపెడ కేంద్రంలో సీనియర్ డ్రైవర్ భాషి పంగు చంద్రయ్య మృతి చెందగా చిన్నగుడుర్ టాక్సీ అడ్డాకు చెందిన సీనియర్ డ్రైవర్లు తమ వంతు సహాయంగా శనివారం చంద్రయ్య కుటుంబానికి ఆర్థిక సాయం తమ కుమారుడికి అందించారు ఈ కార్యక్రమంలో షేక్ పాషా ,గుండగాని ఉపేందర్, రేఖ కృష్ణ, గందసిరి శ్రీను, బి సైదులు, మద్ది వెంకట్ రెడ్డి,చెల్లమల్ల లక్ష్మణ్,శ్రీను, అప్పయ్య గండి, యు సురేష్, అనంతుల శరత్,కొమ్ము శ్రీను,గండి అంబరీష తదితరులు పాల్గొన్నారు.


## కాటారం పోలీస్ సబ్ డివిజన్‌లో నాకాబంది



**కాటారం, జనవరి 11(జనంసాక్షి):** కాటారం మండల పరిధిలోని గంగారం ఎక్స్ రోడ్ వద్ద కాటారం సబ్ డివిజన్ పోలీస్ అధికారి ఆధ్వర్యంలో నాగబంది నిర్వహించారు . కాటారం ముత్తారం కొయ్యూరు ఎస్సైలు కాటారం సీఐ కాటారం డిఎస్పి మరియు టీజీఎస్పి పోలీస్ ఆధ్వర్యంలో ఒకే సారి వాహనాలు ఆపి సంబంధి పేపర్లు బండి నెంబర్లు చెక్ చేశారు. ఎలాంటి కాగితాలు లేని 18 బైకులను 12 ఆటోలను సీజ్ చేశారు. పోలీసు అధికారులు సూచన చేస్తూ వాహనం కొనుగోలు చేసినప్పుడు సంబంధిత పేపర్లు అన్ని చూసుకొని తీసుకోవాలని అన్ని పేపర్లు ఉంటేనే వాహనాన్ని రోడ్డుపైకి తేవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో గుడుంబా గంజాయి లాంటి వాటికి దూరంగా ఉండాలని తెలిపారు.గ్రామాల్లో అన్నిచోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని నేరాలు గ్రామాల్లో నియంత్రణలో ఉండాలని వారు కోరారు.

## పండగకి ఊరెళ్తున్నారా అయితే జాగ్రత్త

◆ టౌన్ సిఐ రమణమూర్తి



**నర్సంపేట, జనవరి 11 (జనంసాక్షి) :**నర్సంపేట మండలంలో పట్టణంలో సంక్రాంతిపండ గాకి వెళ్తున్న వారికి పలు సూచనలు చేసిన టౌన్ సిఐ రమణమూర్తి శనివారం ఆయన మాట్లాడుతూ ఊరుకు వెళ్లే ముందు పేపర్ పాల ప్యాకెట్ వాళ్ళని మీరు వచ్చేవరకు రావద్దని చెప్పండి. ఇంట్లో విలువైన వస్తువులు పెట్టకుండా లాకర్లలో పెట్టండి మీ సిసి కెమెరాలు పనిచేస్తున్నయో లేవో చెక్ చేసుకోండి. అన్నారు ఇంటి ఆవరణలో/హాల్లో లైట్ వెలిగేలా చూడండి.ఇంటి ముందు ప్రతిరోజూ ఆశుభ్రం చేయమని పనివాళ్ళకు చెప్పండ.. పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు ఎప్పటికప్పుడు సీసీ కెమెరాలో చూసుకోవాలని సూచించారు అనుమానం కలిగిన వ్యక్తుల పట్ల జాగ్రత్తలు తీసుకుని పోలీస్ వారికి తెలియపరచాలని ఆయన తెలిపారు.

## ఆరెకుల విద్యావంతుల వేదిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన నాగుర్ల



**పరకాల, జనవరి 11 (జనంసాక్షి):**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆరె కులస్తుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్, ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లు కోరారు.ఆరెకుల విద్యావంతుల వేదిక క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మోటె చిరంజీవి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడుతూ ఆరె కులస్తులందరూ ఐక్యంగా ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో విద్యావంతుల వేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఇంగె రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శులు కొలె కృష్ణ, లడే శివ,జిల్లా నాయకులు నాగరాజు,శ్రీరామ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అయినవోలు దేవస్థాన చైర్మన్‌ను సన్మానించిన పర్వతగిరి మండల కాంగ్రెస్ నాయకులులి



**పర్వతగిరి,జనవరి 11,(జనంసాక్షి):** శనివారం రోజు హనుమకొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అయినవోలు దేవస్థానం నూతన చైర్మన్ ఎన్నికైన కొమ్ముగాని ప్రభాకర్ గౌడ్‌ను సన్మానించిన పర్వతగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు పదవులు వస్తాయని, వచ్చే విధంగా కేఆర్ నాగరాజు గెలుపు కోసం పనిచేసిన కార్యకర్తలకు భవిష్యత్తులో పదులు వస్తాయని శ్రీనివాస్ నాయక్ అన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్రావు,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుందూరి వెంకటరెడ్డి,అన్నారం గ్రామ శాఖ అధ్యక్షుడు గొడుగు రమేష్,యూత్ అధ్యక్షుడు వినయ్,ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్,బూత్ కన్వీనర్ మోహన్ నాయక్, రాజబాబు,మధు, సారంగపాణి,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు జిల్లా నాయకులు పాల్గొన్నారు.